


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 233 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 31 డిసెంబర్ 2025 | వెల : 4/-




# ప్రణాళికాబద్ధంగా రాష్ట్రాభివృద్ధి

## అధికారులు స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి
## సీఎం రేవంత్ దిశానిర్దేశం

- హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలి
- నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి
- రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం
- పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన
- జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్లదే

హైదరాబాద్

జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ(మంగళవారం) కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో కొత్త జోనల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. క్యూర్ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని - మిగతా3లో



## బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా
# అసెంబ్లీలో తీర్మానం చేయాలి

- ఏపీ నిర్మిస్తోన్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌కు సీడబ్ల్యూసీ అనుమతి వచ్చింది
- తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం లేకుండా సీడబ్ల్యూసీ ఎలా అనుమతి ఇస్తోంది
- గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోంది
- ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుంది
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉద్యమ ద్రోహి, జలదోపిడి ద్రోహి రేవంత్‌రెడ్డినే అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ(మంగళవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు హరీశ్‌రావు. ఏపీ నిర్మిస్తోన్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌కు సీడబ్ల్యూసీ అనుమతి వచ్చిందని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం లేకుండా సీడబ్ల్యూసీ ఎలా అనుమతి ఇస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి - మిగతా3లో

## జర్నలిస్టులు ఎలాంటి
# అపోహలు పడొద్దు

- జర్నలిస్టు సంఘాలతో సమావేశమవుతానన్న మంత్రి పొంగులేటి..!
- ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా ఆందోళన
- డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలి
- సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు
- డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి, జీవో 252 ని సవరించాలి
- జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.



హైదరాబాద్

అక్రిడిటేషన్‌ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ.. టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు మంగళవారం సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ - మిగతా3లో



## ఫేస్‌బుక్, వాట్సాప్‌లో కొత్తతరం ఏఐ ఏజెంట్స్

- సింగపూర్ స్టార్టప్‌ను సొంతం చేసుకున్న మెటా
- ఏఐ స్టార్టప్ మానుస్‌ను కొనుగోలు చేసిన టెక్ దిగ్గజం మెటా
- 2 బిలియన్ డాలర్లకు పైగా విలువైన డీల్ అని అంచనా
- గూగుల్, ఓపెన్‌ఏఐకి పోటీ ఇచ్చేందుకు మెటా వ్యూహాత్మక అడుగు
- తనంతట తానుగా పనిచేసే ఏఐ ఏజెంట్లను అభివృద్ధి చేసిన మానుస్
- ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో ఈ టెక్నాలజీని విలీనం చేయనున్న మెటా
- మెటా వైస్ ప్రెసిడెంట్‌గా చేరనున్న మానుస్ సీఈఓ షావో హాంగ్

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను
# ఎండగట్టాలి

- బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ కీలక భేటీ..
- ఈ అసెంబ్లీ సమావేశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలి
- ప్రభుత్వం చెప్పే ప్రతీ అంశంపై సమాధానంతో సిద్ధంగా ఉండాలి
- ప్రధానంగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి అసెంబ్లీ వేదికగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టాలన్నదే బీఆర్ఎస్ వ్యూహం





హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. నందినగర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ప్రధానంగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి అసెంబ్లీ వేదికగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టాలన్నదే బీఆర్ఎస్ వ్యూహం. ఇందులో భాగంగానే ఈ అసెంబ్లీ సమావేశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పాలమూరు - - మిగతా3లో






## మహిళలకు రక్షణ లేకుండా పోయింది'

- చొరబాట్లతో బెంగాల్ ప్రజల్లో ఆందోళన..
- మమతా ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన అమిత్ షా
- చొరబాట్లు ప్రజల్లో అభద్రతా భావాన్ని, ఆందోళనను సృష్టించాయి

# ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు



- ఈ సంక్రాంతికి టోల్ ప్లాజాల వద్ద ఫ్రీ వే!
- పండుగ రద్దీ ఉన్న రోజుల్లో లేన్‌లు మూసే పనులు, భారీ యంత్రాలతో చేసే పనులు చేయొద్దు.
- సంక్రాంతి ముంగిట హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు: మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు
- హైవేలపై సంక్రాంతి ట్రాఫిక్ నివారణకు ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష
- జనవరి 8 నుంచి హైదరాబాద్-విజయవాడ మార్గంలో భారీ రద్దీ అంచనా
- పండుగ వేళ హైవే లేన్‌లు మూసివేసే పనులు నిలిపివేయాలని ఆదేశం
- కీలక జంక్షన్లలో భారీగా ట్రాఫిక్ పోలీసుల మోహరింపు

హైదరాబాద్

గత అనుభవాల దృష్ట్యా ఈసారి పండుగ ప్రయాణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు, ఆర్ అండ్ బీ అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నేషనల్ హైవేలపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై ఆయన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. హైదరాబాద్ - విజయవాడ హైవే పై జనవరి 8వ తేదీ నుంచి వాహన రద్దీ ఎక్కువ ఉండొచ్చు. ప్రధానంగా ఎల్బీనగర్ నుండి వనస్థలిపురం, పనామా గోడౌన్, హయత్ నగర్, రామోజీ ఫిల్మ్ సిటీ ఈ ప్రాంతాల్లో వేలాది వాహనాలు రద్దీ ఏర్పడుతుంది..ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లో ట్రాఫిక్ ఆగడానికి వీల్లేదు. సంక్రాంతికి వెళ్ళే వారికి ఇబ్బంది లేకుండా - మిగతా3లో



## మందులకు కూడా లొంగని డెడ్లీ ఫంగస్

- గతంలో కంటే ప్రాణాంతకం!
- ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న 'కాండిడా ఆరిస్' ఫంగస్
- చికిత్స అందించినా 50 శాతానికి పైగా మరణాలు
- చర్మంపై ఎక్కువ కాలం ఉంటూ ఇతరులకు వ్యాప్తి
- సాధారణ ల్యాబ్ పరీక్షల్లో గుర్తించడం కష్టం

# వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి





**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,డిసెంబర్30(సూర్యరేఖ)** జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీలతో కలిసి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు,పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా,పోలింగ్ కేంద్రాల గుర్తింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు.వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలని,పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించి ఉండకుండా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు.జనవరి 1,2026 నాడు పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితా తయారు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు మురుగు కాలువల పనులను త్వరగా పూర్తి చేయాలని,వేసవిలో త్రాగునీటికి సమస్య రాకుండా నిరంతరం ప్రతి నివాసానికి త్రాగునీరు అందించేందుకు ముందస్తు కార్యచరణ రూపొందించాలని తెలిపారు.పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని,సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ప్రాంతాల్లో గాలిపటం ఎగరేయొద్దు!

సంక్రాంతి పండుగ సీజన్ సంధర్భంగా ప్రజలకు దక్షిణమధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది. రైల్వే విద్యుత్ తీగలపై చిక్కి వేలాడుతున్న గాలిపటం దారాలను ఎట్టిపరిస్థితుల్లో తాకకూడదని ప్రజలను హెచ్చరించింది. రైల్వే ప్రాంగణాల పరిసరాల్లో, యార్డులు, ట్రాక్‌లు మరియు సమీపంలోని జనసంచార ప్రాంతాలలో గాలిపటాలు ఎగురవేయడం వల్ల విద్యుదాఘాతానికి గురైన సంఘటనలు ఇదివరకూ అనేకం జరిగాయని తెలిపింది. పతంగీలు ఎగరవేయడంపై జాగ్రత్తలను సూచిస్తూ ప్రకటన విడుదల చేసింది. గత సంక్రాంతి పండుగ సీజన్‌లో విద్యుధాఘాత ఘటనలు రైల్వేలోని అనేక జోన్‌లలో నమోదయ్యాయని తెలిపింది. కొంతమంది వ్యక్తులు 25 కె.వి ట్రాక్షన్ ఓవర్‌హెడ్ కండక్టర్‌లలో చిక్కుకున్న గాలిపటం దారాలను ముట్టుకోవడం ద్వారా విద్యుత్ షాక్‌లు తగిలి తీవ్ర గాయాల పాలయ్యారని పేర్కొంది. ప్రస్తుతం గాలి పతాలు ఎగరవేయడంలో ప్రజలంతా ప్రధానంగా చైనా మాంజా వాడుతున్నారని అది చాలా ప్రమాదకరమని తెలిపింది. ఆదారాలు విద్యుత్ వాహకం ( విద్యుత్‌ను సులభంగా గ్రహించేవి) అవడం వలన మానవ ప్రాణాలకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని రైల్వేశాఖ తెలిపింది. అంతే కాకుండా రైల్వే విద్యుత్ మౌలిక సదుపాయాలకు తీవ్ర ముప్పును కలిగిస్తాయని పేర్కొంది. దీనివలన ప్రయాణీకులతో పాటు రైల్వే సిబ్బందికి, సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని ఇతర ప్రమాదాలకు దారి తీసే అవకాశాలున్నాయని తెలిపింది. కనుక ఈ



విషయంలో ప్రజలు రైల్వేశాఖకు పూర్తి సహకారం అందించాలని రైల్వే ట్రాక్‌లు, స్టేషన్లు, యార్డులు మరియు ఇతర రైల్వే సంస్థాపనల దగ్గర గాలిపటాలు ఎగురవేయకూడదని రైల్వేశాఖ ప్రకటన విడుదల చేసింది. ప్రతి ఒక్కరూ పండుగలను సంతోషంగా బాధ్యతాయుతంగా జరుపుకోవాలని రైలు కార్యకలాపాలను సజావుగా కొనసాగించడంలో సహాయపడాలని కోరింది.

# ఫేస్‌బుక్, వాట్సాప్‌లో కొత్తతరం ఏఐ ఏజెంట్స్



టెక్నాలజీ రంగంలో మరో భారీ ఒప్పందం కుదిరింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ మాతృసంస్థ మెటా ప్లాట్‌ఫా మ్స్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టార్టప్ 'మానుస్'ను కొనుగోలు చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ డీల్ విలువ 2 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 16,600 కోట్లు) పైగానే ఉంటుందని టెక్ వర్గాలు అంచనా వేస్తున్నా యి. ఈ కొనుగోలుతో ఏఐ రంగంలో గూగుల్, ఓపెన్‌ఏఐ వంటి సంస్థలకు గట్టి పోటీ ఇవ్వాలని మెటా లక్ష్యంగా పెట్టుకుంది. చైనాకు చెందిన వ్యవస్థాపకులు ప్రారంభించిన మానుస్, ప్రస్తుతం సింగపూర్ కేంద్రంగా పనిచేస్తోంది. ఇది సాధారణ ఏఐ చాట్‌బాట్‌ల లాంటిది కాదు. వినియోగదారుల సూచనలకు స్పందించడమే కాకుండా, తనంతట తానుగా క్లిష్టమైన పనులను పూర్తిచేసే "జనరల్ పర్పస్ అటానమస్ ఏఐ ఏజెంట్ల"ను అభివృద్ధి చేయడంలో ప్రసిద్ధి చెందింది. మార్కెట్ రీసెర్చ్, డేటా విశ్లేషణ, కోడింగ్, ట్రిప్ ప్లానింగ్ వంటి పనులను ఇది మానవ ప్రమేయం లేకుండానే చేయగలదు. ఈ అత్యాధునిక టెక్నాలజీని తమ ఉత్పత్తుల్లో విలీనం చేయడమే లక్ష్యంగా ఈ కొనుగోలు జరిపినట్లు మెటా ఒక ప్రకటనలో తెలిపింది. "ఏఐ ఏజెంట్లు తదుపరి అతిపెద్ద టెక్నాలజీ మార్పును సూచిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ కేవలం సూచనలకు స్పందించడమే కాకుండా, వినియోగదారుల తరఫున పనులు కూడా చేస్తుంది. ఈ దిశగా మా దీర్ఘకాలిక వ్యూహానికి మానుస్ బృందం పనితీరు సరిగ్గా సరిపోతుంది" అని మెటా వివరించింది. భవిష్యత్తులో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లలోని 'మెటా ఏఐ' అసిస్టెంట్‌లో ఈ టెక్నాలజీని అందుబాటులోకి తేనున్నారు. ఈ ఒప్పందంపై మానుస్ సీఈఓ షావో హాంగ్ కూడా స్పందించారు. "మెటాతో కలవడం మా పనికి దక్కిన గొప్ప గుర్తింపు. మానుస్ పనితీరులో ఎలాంటి మార్పు లేకుండా, మరింత బలమైన పునాదిపై భవిష్యత్తును నిర్మించుకుంటాం" అని ఆయన తన బ్లాగ్‌లో పేర్కొన్నారు. ఈ డీల్ ప్రకారం, షావో హాంగ్ మెటాలో వైస్ ప్రెసిడెంట్‌గా చేరనున్నారు. 2022లో ప్రారంభమైన మానుస్, కేవలం 8 నెలల్లోనే 100 మిలియన్ డాలర్ల వార్షిక ఆదాయాన్ని సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. కొనుగోలు తర్వాత కూడా మానుస్ సేవలను ప్రత్యేకంగా కొనసాగిస్తామని, అదే సమయంలో తమ ప్లాట్‌ఫామ్‌లలో కూడా ఈ టెక్నాలజీని విలీనం చేస్తామని మెటా స్పష్టం చేసింది. వాట్సాప్ కొనుగోలు తర్వాత మెటా చరిత్రలో ఇది మూడో అతిపెద్ద డీల్‌గా నిలవడం గమనార్హం.

## మందులకు కూడా లొంగని డెడ్లీ ఫంగస్



భారతీయ పరిశోధకుల నేతృత్వంలో జరిగిన ఓ తాజా అధ్యయనం ఆరోగ్య రంగంలో ఆందోళనకర విషయాలను వెల్లడించింది. డ్రగ్ రెసిస్టెంట్ (మందులకు లొంగని) ఫంగల్ జాతి 'కాండిడా ఆరిస్' ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోందని, ఇది గతంలో కంటే ప్రాణాంతకంగా మారుతోందని హెచ్చరించింది. ఢిల్లీలోని వల్లభ్‌భాయ్ పటేల్ చెస్ట్ ఇన్‌స్టిట్యూట్, అమెరికాకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్‌ఐహెచ్) సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈ ప్రమాదకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 65 లక్షల మందిపై ప్రభావం చూపుతున్నాయని పరిశోధకులు తెలిపారు. దీని తీవ్రత ఎంతలా ఉందంటే.. యాంటీ ఫంగల్ చికిత్స అందించినప్పటికీ మరణాల రేటు 50 శాతానికి పైగా ఉంటోందని పేర్కొన్నారు. ఇది బహుళ ఔషధాలను తట్టుకునే శక్తిని కలిగి ఉండటం వైద్యులను కలవరపెడుతోంది. కాండిడా ఆరిస్ మానవ చర్మంపై ఎక్కువ కాలం జీవించి ఉండగలదని, అక్కడి నుంచి శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుందని నిపుణులు వివరించారు. ఇది ఈస్ట్ నుంచి ఫిలమెంట్‌గా రూపం మార్చుకోవడం, కణాల సమూహాలను ఏర్పరచుకోవడం వంటి కణ స్థాయి వ్యూహాలతో మనుగడ సాగిస్తోందని 'మైక్రోబయాలజీ అండ్ మాలిక్యులర్ బయాలజీ రివ్యూస్' జర్నల్‌లో ప్రచురితమైన నివేదిక పేర్కొంది. చర్మంపై, అలాగే నిర్జీవ ప్రదేశాలపై కూడా ఇది గమ్ లాగా అతుక్కుపోతుందని తెలిపారు. దీనివల్ల ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి ఇతరులకు ఈ ఫంగస్ సులభంగా వ్యాపించే ముప్పు ఉందని హెచ్చరించారు. మరోవైపు, సాధారణ ల్యాబ్ పరీక్షల్లో ఈ ఫంగస్‌ను గుర్తించడం కష్టమని, తరచుగా దీనిని వేరే ఈస్ట్‌గా పొరబడే అవకాశం ఉందని, దీనివల్ల చికిత్స ఆలస్యమవుతోందని పరిశోధకులు వివరించారు. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కొత్త రకం యాంటీ ఫంగల్ మందులు, మెరుగైన వ్యాక్సిన్లు, అధునాతన డయాగ్నస్టిక్ పరీక్షలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించారు.

## మహిళలకు రక్షణ లేకుండా పోయింది'



పశ్చిమ బెంగాల్‌లోని మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. ప్రభుత్వం అవినీతి, భయం, చొరబాట్లతో బెంగాల్ నిండిపోయిందని.. ఇది రాష్ట్ర భద్రతకు తీవ్ర ముప్పు కలిగిస్తోందని ఆరోపించారు. కోల్‌కతాలో విలేకరుల సమావేశంలో షా మాట్లాడుతూ.. 15 ఏండ్ల తృణమూల్ పాలన వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. 'గత 15 ఏండ్లుగా బెంగాల్ భయం, అవినీతి, దుష్పరిపాలనను చూసింది. చొరబాట్లు ప్రజల్లో అభద్రతా భావాన్ని, ఆందోళనను సృష్టించాయి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది' అని షా వ్యాఖ్యానించారు. దీదీ నేతృత్వంలోని ప్రభుత్వ అవినీతి కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఆ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బెంగాల్‌కు తిరిగి పూర్వవైభవం తెస్తామని.. స్వామి వివేకానంద, బంకిం చంద్ర చటోపాధ్యాయ, గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్, శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఊహించిన బెంగాల్‌ను నిర్మించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పుతిన్ ఇంటిపైదాడి... మోడీ ఆందోళన

**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసం లక్ష్యంగా జరిగిన డ్రోన్ దాడుల పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ప్రస్తుతం జరుగుతున్న దౌత్యపరమైన చర్చలే యుద్ధాన్ని ముగించి, శాంతిని స్థాపించడానికి సరైన మార్గమని స్పష్టం చేశారు. పుతిన్ నివాసంపై దాడి జరిగిందన్న వార్తలు తనను కలచివేశాయని, ఇలాంటి సమయంలో శాంతి చర్చల ప్రక్రియకు విఘాతం కలిగించేలా ఏ పక్షం కూడా వ్యవహరించకూడదని మోదీ సూచించారు. అందరూ చర్చలపైనే దృష్టి సారించాలని ఆయన కోరారు.రాత్రి వేళ, పుతిన్ ఉంటున్న నొవొగొరోడ్ ప్రాంతంపై ఉక్రెయిన్ 91 లాంగ్ రేంజ్ డ్రోన్లతో విరుచుకుపడిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపించారు. దీనిని ఉగ్రవాద చర్యగా ఆయన అభివర్ణించారు. అయితే రష్యా వైమానిక రక్షణ వ్యవస్థలు వాటన్నింటినీ కూల్చివేశాయని, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని 'టాస్' వార్తా సంస్థ వెల్లడించింది. ఉక్రెయిన్ దాడికి రష్యా తగిన సమాధానం చెబుతుందని లావ్రోవ్ హెచ్చరించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయన ఆదివారం పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడగా, ఫ్లోరిడాలోని తన నివాసంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఈ చర్చలు చాలా సానుకూలంగా సాగాయని, యుద్ధం ముగింపు దశకు చాలా దగ్గరగా ఉందని ట్రంప్ వెల్లడించారు. ఇలాంటి కీలక సమయంలో దాడులు జరగడం అంతర్జాతీయంగా ఆందోళన రేకెత్తిస్తోంది.

## ప్రియాంక గాంధీ ఇంట మోగనున్న పెళ్లి బాజాలు.. స్నేహితురాలితో కుమారుడి ఎంగేజ్మెంట్



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ప్రియాంక, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా కుమారుడు రేహాన్ వాద్రా త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. తన స్నేహితురాలు అవీవా బేగ్ తో రేహాన్ ఎంగేజ్మెంట్ జరిగినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. 25 ఏళ్ల రైహాన్ వాద్రాకు అవీవాతో ఏడేళ్లుగా పరిచయం ఉంది. వీరిద్దరూ మంచి స్నేహితులు. ఆ స్నేహం కాస్తా ప్రేమకు దారి తీసింది. ఈ క్రమంలో అవివా బేగ్‌కు రేహాన్ ప్రపోజ్ చేయగా.. ఆమె ఓకే చెప్పినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో ఇరు కుటుంబాల అంగీకారంతో వీరిద్దరూ త్వరలో వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తోంది. వీరి ఎంగేజ్మెంట్ కూడా జరిపించినట్లు టాక్. అయితే, దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. అవీవా ఢిల్లీకి చెందిన అమ్మాయిగా తెలుస్తోంది.

# వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**తెరుచుకున్న బంగారు వాకిలి తలుపులు..**

**ఉత్తర ద్వార దర్శనంలో భక్తులకు సాదర స్వాగతం పలికిన సప్తద్వారాలు..**

**ఫల పుష్పాలతో వైకుంఠ ద్వారాలు ముస్తాబు..అధ్యాత్మిక శోభా ఉట్టిపడేలా ఏర్పాట్లు..**







**మందమర్రి,డిసెంబర్30(సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రముఖ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు కిలో మీటర్ల మేర బారులు తీరారు. ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు ముక్కోటి దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనం ఇస్తాడని, ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే జన్మజన్మల పాపాలు తొలగి మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాసం శుక్ల ఏకాదశి శుభ దినం మంగళవారం తెల్లవారు జామున అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం,తిరుప్పావై సేవకాలం నిర్వహించి తిరుప్పావై పాశురాలతో ఆలయంల లోని బంగారు వాకిలి తలుపులు తెరవడంతో పట్టణంలోని వెంకటేశ్వరస్వామి పంచముఖి, అయ్యప్ప ఆలయాల సన్నిధికి చేరుకున్న భక్తులు క్యూ లైన్ల ద్వారా వచ్చి ఉత్తర ద్వారం గుండాస్వామి వారిని దర్శించుకున్నారు. వివిధ రకాల ఫలాలు, అరుదైన పుష్పాలతో ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. పటిష్టమైన క్యూ లైన్ లు ఏర్పాటు చేయగా, భక్తులకు సాదర స్వాగతం పలికేలా సప్త ద్వారాలు ఏర్పాటు చేశారు.శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గరుడ వాహనంపై కొలువు తీరిన స్వామి వారిని సామాన్య భక్తులతో పాటు ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకుని పుణ్య పునీతులయ్యారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంచిర్యాల డీసీపీ భాస్కర్ బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ,మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ,మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు,సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సైశివనీతి రాజశేఖర్ లు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఎక్కడా కూడ చిన్న అసౌకర్యం కలగకుండా చేయడంలో వ్యూహాత్మక ఏర్పాట్లతో ప్రతి ఒక్కరు సఫలం అయ్యారు.ఏసీపీ రవి కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సీఐ శశిధర్ రెడ్డి సారధ్యంలో పట్టణ ఎస్సై రాజశేఖర్ తో పాటు కాసిపేట రామకృష్ణాపూర్ దేవపూర్ ఎస్సైలు సింగరేణి సెక్యూరిటీ పోలీస్ సిబ్బంది పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.వీరితో పాటు ఆలయ కమిటీ సభ్యులు,శ్రీవారి సేవా సమితి సభ్యులు క్యూ లైన్ల నిర్వహణతో పాటు భక్తులకు తాగునీరు,టీ, ప్రసాద వితరణ చేశారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల,డిసెంబర్30(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపుగదుల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు,విద్యుత్,విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు,వంటశాల,ప్రహరీగోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని,మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.పాఠశాలలోని వంటశాల తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంలో పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో పాఠ్యాంశాలు బోధించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు.అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహారించాలి

**బాధితులకు పోలీస్ అండగా ఉంటారనే నమ్మకం, భరోసా కల్పించాలి..**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల,డిసెంబర్30(సూర్యరేఖ)** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని పోలీస్ అండగా ఉంటారనే నమ్మకం,భరోసా కల్పించాలనీ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా జన్నారం పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ జన్నారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు ముందుగా పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు.ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పెండింగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ఈ ప్రాంతం మారు మూల ప్రాంతం అటవీ ప్రాంతం కావున ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.పోలీస్ పై ఉన్న ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు,పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్వీకరించి చట్ట పరిధిలో పరిష్కారం చేయవల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ తెలిపారు.నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో




ఇండ్లలోనే ప్రశాంతంగా జరుపుకోవాలని,మద్యం సేవించి వాహనాలను రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పెషల్ డ్రింక్ అండ్ డ్రైవ్ లు కూడా నిర్వహించడం జరుగుతుందని ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, సీఐ రమణమూర్తి,ఎస్ఐ అనూష ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే జైలు తప్పదు..

**బెల్లంపల్లి,వన్ టౌన్ ఎస్ హెచ్ఓ శ్రీనివాసరావు**



**బెల్లంపల్లి,డిసెంబర్30(సూర్యరేఖ)** 2026నూతన సంవత్సర వేడుకలను ప్రజలు కుటుంబ సభ్యులతో శాంతియుతంగా జరుపుకోవాలని బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ కే. శ్రీనివాసరావు తెలిపారు.న్యూఇయర్ పేరుతో మద్యం సేవించి వాహనాలు నడపడం,బైక్ రేసింగ్‌లు,డీజే సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడం వంటి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.డిసెంబర్ 31సాయంత్రం నుంచే పట్టణంలోని ప్రధాన రహదారులు,కూడళ్ల వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపినట్లు తేలితే వాహనాలు జప్తు చేసి,డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయాలని రవాణాశాఖకు సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు.పట్టణ పరిధిలో డీజేలకు అనుమతి లేదని,అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని తెలిపారు. యువత బైక్ రేసింగ్‌లు,అతి వేగంగా వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు.

## ప్రణాళికాబద్ధంగా రాష్ట్రాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

చెప్పుకొచ్చారు. పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన అని తెలిపారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ అని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్‌లదేనని స్పష్టం చేశారు. సిటీలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలని మార్గనిర్దేశం చేశారు. క్యూర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఈవీ వాహనాలను తీసుకురావాలని నిర్ణయించామని తెలిపారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి.

చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. అలాగే, రోడ్లపై గుంతలు కనిపించొద్దని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలని దిశానిర్దేశం చేశారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలని నిర్దేశించారు. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్యూర్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారని పేర్కొన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వీలైనంత స్పీడ్‌గా రెస్పాన్స్ అవ్వాలని మార్గనిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు. అధికారులు అందరూ కలిసి పనిచేస్తేనే నగరం భవిష్యత్ బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు

-మొదటిపేజీ తరువాయి

అన్ని రకాల చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పోయినసారి ఎదురైనా అనుభవాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవాలి. రోజుకు సుమారు లక్ష వాహనాల ప్రయాణం సాగుతుంది. కాబట్టి దీనిపై అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. పండుగ రద్దీ ఉన్న రోజుల్లో లేన్‌లు మూసే పనులు, భారీ యంత్రాలతో చేసే పనులు చేయొద్దు. అత్యవసరంగా చేయాల్సిన పనులు ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. పండుగ మొదలుకానున్న తేదీకి ముందే రోడ్లపై ఉన్న మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలు పూర్తిగా తొలగించాలి. అన్ని రహదారి లేన్‌లు వాహనాల రాకపోకలకు పూర్తిగా అందుబాటులో ఉంచాలి. పగలు, రాత్రి రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోట స్పష్టంగా కనిపించే ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించే ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం పాటించాలి. అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలి. రోడ్డు పనుల్లో ఉన్న సిబ్బంది అందరూ ప్రతిబింబించే జాకెట్లు (పసుపు / నారింజ రంగు) తప్పనిసరిగా ధరించాలి.

రాత్రి సమయంలో జంక్షన్లు, వర్క్ జోన్‌ల వద్ద తగినంత వెలుతురు ఏర్పాటు చేయాలి. బారికేడ్లు, ట్రాఫిక్ ఐలాండ్‌లపై రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉపయోగించాలి. రూట్ పేట్రోల్ వాహనాలు, క్రేన్లు, అంబులెన్సులు 24 గంటలు అందుబాటులో ఉంచాలి. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా సజావుగా వెళ్లేలా అదనపు బృందాలను మోహరించాలి. రేపు నేను తూప్రాన్ పేట్,అబ్దుల్లాపూర్ మెట్ ప్రాంతాల్లో ఫీల్డ్ విజిట్ చేస్తా అని తెలిపారాయన.

### కేంద్రానికి ఫ్రీ వే రిక్వెస్ట్

సంక్రాంతి పండుగ వేళ ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా టోల్ ప్లాజాల వద్ద ఫ్రీ వే ఏర్పాటుకు కేంద్రానికి రిక్వెస్ట్ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. “పండుగ పూట లక్షలాది మంది ప్రయాణం చేస్తారు.. వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలనేది మా ప్రభుత్వ ఆలోచన. ఈ అంశంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఇవాళ లేఖ రాస్తా. అవసరమైతే ఒకటి,రెండు రోజుల్లో నేను స్వయంగా వెళ్ళి కలుస్తా. జనవరిలో ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం జాతరకు వెళ్లే లక్షలాది భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలని కోరతా. టోల్ ప్లాజాల వద్ద ఫ్రీగా ఉంటే వాహనాలు ఆగవు..ఎలాంటి అసౌకర్యం ఉండదు” అని తెలిపారాయన. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి,సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,రీజినల్ అధికారి శివ శంకర్, రీజినల్ అధికారి కృష్ణ ప్రసాద్,డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఎస్పీ,పలువురు పోలీస్ ఉన్నతాధికారులు,ఆర్ అండ్ బీ ఈఎన్సిలు జయభారతి, మోహన్ నాయక్, ఎస్.ఈ ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిపై ఇక యుద్ధమే సిపి సాయి చైతన్య

**కామారెడ్డి,డిసెంబర్30(సూర్యరేఖ)** యువతను నిర్వర్యం చేస్తున్న డ్రగ్స్ పై ఇక యుద్ధమేనని సిపి సాయిచైతన్య తెలిపారు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ పట్ల అంకితభావం ప్రభుత్వ విభాగాల సమన్వయం ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు మంగళవారం మీడియా సమావేశంలో క్రైమ్ వివరాలను వెల్లడించారు గత ఏడాదితో పోలిస్తే కమిషనరేట్ పరిధిలో ఓవరాల్ గా క్రైమ్ రేటు నాలుగు శాతం తగ్గినట్టు సిపి సాయి చైతన్య తెలిపారు గత ఏడాది వివిధ నేరాల సంఖ్య 8983 నమోదు కాగా 2025లో నమోదైన కేసుల సంఖ్య86 24 కు తగ్గినట్లు ఆయన తెలిపారు.బ్లాక్ స్పార్ రేట్స్ గుర్తించి ఆయా చోట్ల రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గినట్లు తెలిపారు.గత ఏడాది మొత్తం 857రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా మూడు ఐదు మూడు మంది మృతి చెందాలని 782 మంది గాయపడ్డారని 2025లో 780 రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా 276 మంది మృతి చెందినట్లు సిపి తెలిపారు ప్రమాదాలను తగ్గించడంతోపాటు మృతుల సంఖ్యను కూడా తగ్గించినట్టు ఆయన తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఉక్కు పాదం మోపి చర్యలో భాగంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టిన తనిఖీలతో మంచి ఫలితాలు వస్తున్నట్లు తెలిపారు రోడ్డు ప్రమాదాల నివారణలో సైతం తనిఖీలు చేస్తున్నట్లు సిపి తెలిపారు.యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మహమ్మరిపై ఇక యుద్ధమేనని సిపి సాయి చైతన్యతెలిపారు నిజామాబాద్ జిల్లా ప్రధానంగా జాతీయ రహదారులను ఆనుకొని ఉండడంతో అంతర్ రాష్ట్ర దొంగలు దోపిడీలకు పాల్పడుతున్నారని సిపి అన్నారు.ఈ దొంగతనాలకు దోపిడీలను నివారించడం కోసం డైనమిక్ గా పెట్రోలింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు వరదలతో వెంటనే సాయం చేసేందుకు వీలుగా డిడిఆర్ ఎఫ్ ఫోర్సును పోలీస్ శాఖ నుంచి సిద్ధం చేస్తున్నామన్నారు.ఈ ఫోర్స్ తక్షణం రెస్పాండ్ అయ్యేందుకు అవకాశం ఉంటుందని సిపి తెలిపారు.కులకు ఆర్థిక నష్టాలకు గురిచేస్తున్న సైబర్ నేరాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నామని సిపి వెల్లడించారు.జిల్లా ప్రజలు జరుపుకుని కొత్త సంవత్సర వేడుకలకు పోలీస్ శాఖ అడ్డంకి కాదని




కానీ వేడుకల పేరుతో హద్దు మీరొద్దని సిపి సాయి చైతన్య జిల్లా ప్రజలకు సూచించారు.కొత్త సంవత్సర వేడుకలు జరుపుకునే విషయంలో సిపి పలు సూచనలు చేశారు.కొత్త సంవత్సరము వేడుకల్లో భాగంగా మరింత విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు.మద్యం తాగి రోడ్లమీద వాహనాలు నడిపిస్తే పదివేల మించిన ఫైన్ తో పాటు జైలు శిక్ష కూడా పడనట్లు సిపి సాయి చైతన్య హెచ్చరించారు ఈ మీడియా సమావేశంలో అడిషనల్ డీసీపీ జి.బస్వారెడ్డి నిజామాబాద్ ఎసిపిఎల్ రాజవెంకటరెడ్డి బోధన్ ఎసిపి శ్రీనివాస్, ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వరరెడ్డి ట్రాఫిక్ ఏసిపిసైబర్ క్రైమ్,ఎసిపి వై.వెంకటేశ్వర రావు స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీశైలం,సిఐలు ఎస్సైలు సిసి ఆర్ బిసిఐ.వీరయ్య ఐటి కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెల్లవారుజాము నుండే శ్రీరంగనాథ స్వామి ఉత్తర ద్వారం భగవద్దర్శనం

## పోటెత్తిన భక్తులు

**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్30(సూర్యరేఖ)** జియాగూడ ప్రాంతంలో గల శ్రీరంగనాథ స్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తెల్లవారు జామున 2.గం.లకు మూలవిరాటకు అభిషేకము,3.00 గం.లకు వస్త్రాలంకారము,తోమాల సేవ,తిరుప్పావై సేవాకాలము,బాల భోగ నివేదనము, మంగళా శాసనము,5.01గం.లకు వైకుంఠ ద్వార నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభమైనది. వైకుంఠ ద్వారామ్ గుండా పలువురు ప్రముఖులు స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ శ్రీరంగనాథ స్వామిని దర్శించుకున్నారు.ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో తలసాని శ్రీనివాస్ యాదవ్ కు స్వాగతం పలికారు.ఉత్తర ద్వారం గుండా స్వామిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకొని పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆయనను ఆలయ నిర్వాహకులు సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో



ఎమ్మెల్యే వెంట బేగంబజార్ కార్పొరేటర్ శంకర్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి,జీవన్ సింగ్,ప్రదీప్ రాజ్ తదితర స్థానిక నాయకులూ ఉన్నారు.ఈ సందర్భంగా శ్రీరంగనాథ స్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్ట్ శృంగారం తిరువేంగళాచార్యులు,అర్చకులు శృంగారం రాజగోపాలా చార్యులు మాట్లాడుతూ. మంగళవారం రాత్రి 7.గం.ల నుండి 5 రోజులు రావత్తు ఉత్సవ ప్రారంభము,రాత్రి 12.గం?ల వరకు దర్శనము అర్చన తీర్థప్రసాదములు వితరణ ఇత్యాది కార్యక్రమాలు జరుగునని తెలిపారు.3వ తేదీ శనివారం సా.6.గం.లకు నుండి సేవకాలం నమ్మాళ్వార్ పరమపద ఉత్సవము,రాత్రి 8.గం.లకు పల్లకి సేవ,రాత్రి



9.గం.లకు హారతి,శాత్తుముర్రై మరియు వివిధ రకముల ప్రసాదములు గోష్ఠి,వినియోగం జరుగును.రాపత్తు ఉత్సవ సమాప్తి రాత్రి 11గం.ల వరకు జరుగును.14వ తేదీ బుధవారం భోగి పర్వదినమున 8.గం.లకు శ్రీ గోదా రంగనాథ స్వామి వారికి అభిషేకము,రాత్రి 7.గం.లకు శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణోత్సవము తీర్థ ప్రసాద గోష్ఠి.16వ తేదీ సా.5.గం.లకు నుండి రాత్రి శ్రీ గోదా అమ్మవారి కరినోము ఉత్సవము, రాత్రి 10.గం.ల వరకు ధనుర్మాస వ్రత సమాప్తి అతి వైభవముగా జరుగునని తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో సకాలమునకు విచ్చేసి స్వామి వారిని సేవించి తీర్థప్రసాదములు స్వీకరించి తరించగలరని ఆలయ ట్రస్టీలు కోరారు..

# పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధ్యం





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,డిసెంబర్30(సూర్యరేఖ)** వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా పశువైద్య,పశుసంవర్ధకశాఖ అధికారి ఈ.శంకర్ జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,జిల్లా ఉద్యానవన అధికారి అనితలతో కలిసి డివిజన్,మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు ఉద్యానవన,పట్టు పరిశ్రమశాఖ అధికారులు,పశువైద్య-పశు సంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. వరి,పత్తి, మొక్కజొన్న పంటలు మాత్రమే కాకుండా వాణిజ్య పంటలు కూరగాయల సాగు,ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.దేశ వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం అధిక మొత్తంలో ఉన్నందున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూల ప్రాంతాలను గుర్తించాలని,పంట సాగుతో కలిగే లాభాలపై రైతులకు వివరించి సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. తద్వారా జిల్లాకు నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందుతుందని,రైతులకు ఆర్థికంగా లాభం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో నమోదు అయిన సాగు విస్తీర్ణానికి అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని,జిల్లాలో యూరియా పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకారం అవసరమైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం యూరియా అందించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన పశువైద్య-పశుసంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త నారాయణపురం ఆర్ఆర్ వెంచర్ నుంచి ఎన్ఎస్పీ లిఫ్ట్ కెనాల్ కు బీటీ రోడ్

**పనులకు రెవిన్యూ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోత్సవం**




**ఖమ్మం,డిసెంబర్30(సూర్య రేఖ) :** పేరువంచ నుంచి కుప్పినగుట్ల బీటీ రోడ్డుకు రూ.7 కోట్ల నిధులతో,కొత్త నారాయణపురం ఆర్ఆర్ వెంచర్ నుండి ఎన్ఎస్ పి లిఫ్ట్ వరకు రూ.రెండు కోట్ల నిధుల తో బిటీ రోడ్డు నిర్మాణంకు నారాయణపురంటు రామకృష్ణాపురం,రూ.రెండు కోట్ల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు రాష్ట్ర రెవిన్యూ,సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.

## పిల్లలు దేవుడు చల్లని వారే..కల్ల కపటం ఎరుగని కరుణామయులే

**మానవత్వాన్ని చాటిన చిన్నారి చిట్టి చేతులు**



**మందమర్రిడిసెంబర్30(సూర్యరేఖ)** పిల్లలు దేవుడు చల్లని వారే..కల్ల కపటం ఎరుగని కరుణామయులే పాటకు చిన్నారి విద్యార్థుల సుగుణాన్ని చాటి మానవత్వాన్ని ప్రతిబించారు.కల్ల కపటం కానరాని కల్మషమసలే ఎరుగని చిన్నారి చిట్టి చేతులు వికసించి మానవత్వాన్ని చాటారు. పట్టణంలోని రహదారుల వెంబడి,బస్టాండ్లలో చలికి వణుకుతున్న అనాథ వృద్ధులను చూసి స్థానిక ఫిల్టర్ బెడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చలించి పోయారు.వారి కోసం చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో ఆచిన్నారులు సైతం చెయ్యి కలిపారు. మీడియా అకాడమీ పాత్రికేయులు జనార్ధన్ చిన్నారి చిట్టి చేతులతో విరాళాలు సేకరించిన రూ.2500 లను మంగళవారం అనాథ వృద్ధుల బ్లాంకెట్ల పంపిణీ కోసం అందజేశారు.ఈ సందర్భంగా మానవ సేవయే మాధవ సేవగా స్పందించిన చిన్నారులను ఉపాధ్యాయులు,వారి సేవా గుణాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జనార్ధన్,ఉపాధ్యాయురాలు ఉమాదేవి,భీమ్ పుత్ర శ్రీనివాస్,లలిత,రవి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ అసోషియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**రామకృష్ణాపూర్,డిసెంబర్30(సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పోలం సత్యనారాయణ,ఉపాధ్యక్షుడుగా గాంధారి చంద్ర మోహన్,ప్రధాన కార్యదర్శిగా చిలువేరు అనిల్ కుమార్,కోశాధికారిగా మొల్ల రాములు,కార్యదర్శిగా ఎర్రబెల్లి రాజేష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పొలం సత్యనారాయణ ఆధ్వర్యం లో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘునాథరెడ్డిని వారి ఇంటి వద్ద మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన క్యాతనపల్లి కాంట్రాక్టర్లు, అనంతరం జిల్లా అధ్యక్షులు కోత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా సుధీర్ బాబు బాధ్యతల స్వీకరణ..



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 30(సూర్యరేఖ)** నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా మంగళవారం సాయంత్రం సుధీర్ బాబు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్బంగా ఆయనను పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.ఈ సందర్బంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని,రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచ దేశాలకు తెలిసేలా ఇటీవల గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహించుకోవడం జరిగినదని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కొత్తగా నాలుగు పోలీసు కమిషనరేట్లను ఏర్పాటు చేయడం జరిగిందని,అందులో భాగంగా ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని అన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తామని అన్నారు.అన్నీ శాఖల సమన్వయంతో పని చేస్తామని,ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో 22 పోలీసు స్టేషన్లు పని చేస్తాయని,ఈ పోలీసు స్టేషన్ల అధికారులతో కలిసి టీమ్ వర్క్ తో సమర్థవంతంగా పని చేస్తామని అన్నారు.తనకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకరిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు





**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉప్పల్ స్వరూప్ నగర్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు శ్రీనివాస్ శర్మ వెంకటేశ్వర పంతులు శ్రీనివాస్ పంతులు కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మోదుగు శేఖర్ రెడ్డి,మోదుగు మోహన్ రెడ్డి,కనిగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు బైకుమల్లా రమేష్ గుప్తా శ్రీనివాస్ రెడ్డి,సత్తి రెడ్డి,ఆనంద్ ప్రభు హనుమంత్ శమీర్పేట్ రాకేష్ రెడ్డి,భాస్కర్ రెడ్డి నర్సింహచారి ,పవన్ కుమార్,సత్తి రెడ్డి,అంజి రెడ్డి మధుకర్ రెడ్డి తుమ్మల దేవేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి జ్ఞేశ్వర్ గుప్తా సంతోష్ సారయ్య వెంకటేశ్వరు ఆంజనేయులు గౌడ్,ఆనంద్ సంతోష్ చారి రాఘవేందర్ పాల్గొన్నారు.

## శ్రీరంగనాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన బోడి అశోక్ కుమార్ యాదవ్

**ముక్కోటి దేవతలతో విష్ణుమూర్తి ఉత్తర ద్వార దర్శనం..**



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్ 30(సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని కార్వాన్,జియాగూడ పరిధిలోని గల ఆలయాల తో పటు జాన్సింగ్ బాలాజీ దేవాలయంలోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బోడి అశోక్ కుమార్ యాదవ్ పార్టీ శ్రేణులతో పాల్గొని శ్రీరంగనాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు.పూజల అనంతరం అశోక్ కుమార్ ను ఆలయ నిర్వాహకులు సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్బంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ...ముక్కోటి ఏకాదశి రోజు ముక్కోటి దేవతలతో కలిసి శ్రీమహా విష్ణువును ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుంటే పునరావృత్తి రహిత శాశ్వత విష్ణు సాయుజ్యాన్ని పొందవచ్చునాని,ఇదే ముక్కోటి రోజు జరిగే పవిత్ర ఉత్తర ద్వార దర్శనంలోని అంతరార్ధం అని,ఈ అంతరార్థాన్ని గుర్తించి వైష్ణవ ఆలయా ల్లో ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనాలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమం లో ముఖేష్ ముదిరాజ్,సందేశ్ యాదవ్,నామా యాదగిరి కిషోర్ యాదవ్, లక్ష్మీకాంత్ యాదవ్, పవన్ సాయి వారితోపాటు పాల్గొన్నారు.

## "అద్దె "పంచాయతీ అష్ట కష్టాలు



**ఖమ్మం,డిసెంబర్30(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామ పంచాయతీ భవనం అద్దె భవనంలో సౌకర్యాలు కొరత ఇరుకు గదులు ఉండటంతో గత ఐదు సంవత్సరాలుగా ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.సభలు సమావేశాలు రికార్డులు నిర్వహణ మెటీరియల్ ఉంచేందుకు సక్రమంగా గదులు లేనందున ఆగ్రామ ప్రజలు గత ఐదు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు.గత ఐదు సంవత్సరాలు క్రితం తెలగవరం నుండి మర్లపాడు విడిపోగా మూడు సంవత్సరాలు పాటు పాఠశాల భవనంలో నిర్వహించారు.అనంతరం పాఠశాల భవనం నుంచి అద్దె భవనంలోకి నిర్వహణ మార్చారు.దీనివలన సభలు సమావేశాలు నిర్వహణకు స్థలం కొరత ఇరుకు గదులు ఇబ్బందులుతో నానా కష్టాలు పడుతున్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ఉపాధిలో భవనం మంజూరైన కూడా పిల్లర్ల దశలో తుప్పు పట్టి పాడవపోతున్నవి.నూతన పాలకవర్గంలోనైనా కొత్త భవనం నిర్మాణాలు కొనసాగి ఇబ్బందులు తొలిగితాయని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.ఈ విషయమై గ్రామపంచాయతీ సర్పంచ్ ను వివరణ కోరగా ఉపాధి హామీలు మంజూరైన నూతన భవనం పిల్లర్లు దశలో నిలిచిపోయి ఉందని,దానిని అధికారులతో మాట్లాడి పూర్తి చేసేందుకు కృషి చేస్తానని సర్పంచ్ చిన్న కృష్ణ తెలిపారు.గ్రామంలో అపరిస్కృతంగా ఉన్న సమస్యలను కూడా దపాలు వారిగా పరిష్కరిస్తానని తెలుపుతున్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,



**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ మంగాపురంకాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి ఉత్తరద్వారా దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇ.ఓ రవీందర్ రెడ్డి,స్థానిక నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే,సాయి కుమార్,రామకృష్ణ,నవీన్ గౌడ్,అశోక్ రెడ్డి,చారి బాలయ్యగౌడ్ శివాజీ,శ్రీనివాస్ గౌడ్, దుర్గారెడ్డి,శేఖర్ గౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# రామంతపూర్ ఇంద్రనగర్ కాలనీలో పర్యటించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెహమ్మద్ రఫీక్






**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)** కాలనీ ప్రజల ఆహ్వానం మేరకు రామంతపూర్ డివిజన్ ఇంద్రనగర్ లో మంగళవారం రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, విద్యుత్ అధికారి ఏ.ఈ.లావణ్య,లైన్ ఇన్స్పెక్టర్ సారయ్య,లతో కలిసి ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుండి అపూర్వమైన ఆదరణ లభించింది. కాలనీ ప్రజలు తమ కష్టసుఖాలను స్థానిక ప్రజలు వారితో పంచుకున్నారు.రోడ్డుకు అడ్డంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు విరిగిన విద్యుత్ స్తంభాలు మార్చాలని,రోడ్ త్వరగా వేయాలని ప్రజలు కోరారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ... సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అధికారులతో చర్చించి సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంద్రనగర్ కాలనీవాసులు పుస్నా సత్తయ్య,చిక్క సత్యనారాయణ ఆదినారాయణగౌడ్,మల్లికార్జున్, వినయ్,వినోద్ చారి,పూస బాలరాజ్,అంగాల సందీప్,బలం శ్రీనివాస్,మహమ్మద్ షకీల్,సంగీత, జయశ్రీ,దేవేందర్ రెడ్డి,గంటికా సరిత,అశోక్, గంగాపుత్ర శేఖర్,వినయ్,మోహన్,బెస్త భాస్కర్, మొగిలి లింగం,గాండ్ల రమేష్,మహమ్మద్ నయీమ్, బుగ్గపాటి పరమేష్,సూరి,ఐకాన్ మధు,స్వామి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.



**కామారెడ్డి,డిసెంబర్30(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలోని మౌనిక ఫర్టిలైజర్ షాప్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా షాప్‌లోని ఎరువుల నిల్వలు, అమ్మకాలు,రికార్డులు,స్టాక్ రిజిస్టర్లు,ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు అధిక ధరలకు విక్రయాలు,బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని,కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని షాప్ నిర్వాహకులను ఆదేశించారు.అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు,ధరల పట్టిక,జిల్లా ,రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ,తహసిల్దార్ రేణుక, ఏవో రాజలింగం, సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.ఎస్ఎస్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు..



**ఉప్పల్,డిసెంబర్30 (సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా రామంతపూర్, ఇందిరానగర్ లో శ్రీరామసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి రోజు వైకుంఠ (విష్ణువు నివాసం) యొక్క ద్వారాలు తెరుచుకుంటాయని,ఉత్తర ద్వారం గుండా స్వామివారి దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని తెలిపి,భక్తులందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి,రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, మేడ్చల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ తాళ్ల బాలకృష్ణగౌడ్,ఆలయకమిటీ సభ్యులు భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్





**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పుర స్కరించుకొని చిల్కానగర్ బీరప్పగడ్డ లోని తేనె లక్ష్మీనరసింహస్వామి ఆల యం ఉప్పల్ డివిజన్ లోని కనిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయాలలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ...కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి మంగళకరమైన దీవెనలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, మాస శేఖర్,రాజేశ్వర్ రెడ్డి,బాలకృష్ణగౌడ్,బాలు, ముద్దం శ్రీనివాస్ యాదవ్ పోచయ్య,శ్యామ్,జిల్లాల ప్రవీణ్,పొంగ మహేందర్,ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్,ఆనంద్,పిట్ల శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# క్రికెట్ లీగ్ టోర్నమెంటులో ఎం.ఎం.సి.ఏ రైడర్స్ గెలుపు





**బెల్లంపల్లి,డిసెంబర్30(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని ఏ.ఎం.సీ మైదానంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ టోర్నమెంటులో ఎం.ఎం.సీ.ఏ రైడర్స్ జట్టు గెలుపొందింది.ఫైనల్ పోటీలో ఎంఎంసిఏ రైడర్స్ జట్టు ఎంఎంసిఏ బ్లాస్టర్ జట్టును ఓడించింది.18ఓవర్ల మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన బ్లాస్టర్స్ జట్టు16 ఓవర్లలో 93 పరుగులు చేసి ఆల్ అవుట్ కాగా రైడర్స్ జట్టు16 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 94పరుగులు చేసి విజయం సాధించింది.మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్ గా అభి,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా శ్రీకాంత్ ఎంపిక అయ్యాడు.బెస్ట్ బౌలర్ గా చందు,బెస్ట్ బ్యాట్స్ మెన్ గా నవం ఎంపికయ్యారు.విజేతలకు సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు నాతరి స్వామి మాట్లాడుతూ...క్రికెట్ విజేతలకు శుభా కాంక్షలు తెలిపారు. క్రీడలకు తమ పార్టీ తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు.బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య మాట్లాడుతూ... బెల్లంపల్లిలో క్రికెట్ అభివృద్ధి కోసం మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ఎంతగానో కృషి చేస్తున్నదని ప్రశంసించారు. ప్రస్తుతం అద్దె స్థలంలో నిర్వహిస్తున్న అకాడమీకి ఎమ్మెల్యేతో సంప్రదించి తగిన ప్రభుత్వ స్థలాన్ని అందించడానికి కృషి చేస్తామన్నారు.ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కెరీర్ గ్రూపు చైర్మన్ గడ్డం రాజేష్ గౌడ్ తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్,కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు ఎస్ జిఎఫ్ జోనల్ సెక్రెటరీ గోపాల్, ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్,పి.డి బాబురావు,క్రికెట్ అకాడమీ కోచ్ దేవిడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఎంపైర్లుగా గౌతం,హరీష్,దుర్గయ్య కామెంటేటర్ గా దినేష్ వ్యవహరించారు.

# న్యూఇయర్ కు పక్కా పోలీస్ నిఘా.. హద్దులు మీరితే చర్యలు తప్పవు...

## డ్రంకన్ డ్రైవ్ పై ఉక్కుపాదం..న్యూఇయర్ కు పోలీస్ ఆంక్షలు..

## సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్



**రామాయంపేట,డిసెంబర్ 30(సూర్యరేఖ)** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుతంగా బాధ్యతాయుతంగా జరుపుకోవాలని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ సూచించారు.న్యూఇయర్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ మేరకు మంగళవారం పలు నిబంధనలు జారీ చేసినట్లు సీఐ తెలిపారు. ముఖ్యంగా హైవేలపై, ప్రధాన రహదారులపై కేక్ కటింగ్‌కు అనుమతి లేదని పేర్కొన్నారు. హోటళ్లు,రెస్టారెంట్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈవెంట్లు,వేడుకల్లో డ్రగ్స్ లేదా ఇతర నిషేధిత పదార్థాల వినియోగం జరిగితే నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపితే (డ్రంక్ అండ్ డ్రైవ్) భారీ జరిమానా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు,జైలు శిక్ష తప్పవని సీఐ స్పష్టం చేశారు.నగరం అంతటా ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్,బైక్ రేసింగ్, అతివేగం సైలెన్సర్ శబ్దాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించే వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు. నూతన సంవత్సర వేడుకల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై షీటీమ్స్ నిఘా కొనసాగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్ 100 లేదా112కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ బాధ్యతాయుతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్,ఈ సందర్భంగా పట్టణ,సర్కిల్ పరిధి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ సహకారం అవసరం

**భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి-పున్నం చంద్**
**మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన భీమారం సర్పంచ్**



**చెన్నూర్,డిసెంబర్30(సూర్యరేఖ)** భీమారం గ్రామ సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి -పున్నం చంద్ మంత్రివివేక్ వెంకటస్వామిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలు,ప్రజల అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా భీమారం గ్రామంలో రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య, పారిశుధ్య సౌకర్యాల మెరుగుదల,వీధిదీపాల ఏర్పాటు డ్రైనేజీ సమస్యలు వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ సహకారం అవసరమని సర్పంచ్ మంత్రికి వివరించారు.ఈ విషయాలపై స్పందించిన మంత్రి గ్రామాభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసి,సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సమావేశం ద్వారా భీమారం గ్రామ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమంని విజయవంతం చేశారు.

## ముక్కోటి దేవతల ఆశీర్వాదాలు ప్రజలపై ఉండాలి..

**జీవన్ సింగ్**



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్30(సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశి పర్వదినాను పురస్కరించుకొని కార్వాన్ రాంసింగ్ పూరా ప్రాంతంలో గల మహిమాన్విత శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామిని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ...ముక్కోటి దేవతలతో కలిసి శ్రీమహావిష్ణువు దర్శనమిచ్చే పర్వదినమైన ముక్కోటి ఏకాదశి రోజు అని,మూడు కోట్ల దేవతల అనుగ్రహం,చల్లని చూపులు,ఆశీర్వాదాలు ప్రజలపై ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బలవీర్ సింగ్ బృందం జీవన్ సింగ్ ను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ, ప్రసాదాలు అందజేశారు .

## ముక్కోటి దేవతల ఆశీర్వాదాలు పొందిన కార్పొరేటర్ బోహిని దర్శన్..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్ 30(సూర్యరేఖ)** చార్మినార్ ప్రాంతంలో గల ప్రాచీన శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ఏకాదశి పర్వదినాను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోహిని దర్శన్ దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీమహావిష్ణువు ముక్కోటి ఏకాదశి రోజు మూడు కోట్ల దేవతలకు,భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమిస్తాడు కాబట్టి ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అనిల్ బజాజ్, మహేందర్ రెడ్డి,రాజు సింగ్,ల బృందం కార్పొరేటర్ బోహిని దర్శన్ ను ఆలయ మర్యాదలతో సత్కరించి,తీర్థ,ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూప్ రాజ్,జగదీష్,నట్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాసింపూర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం..



**నిజాంపేట,డిసెంబర్30(సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసీంపూర్ తాండ గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ లౌద్య రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో మహిళా గ్రూప్ సంఘాల వారికి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, మహిళా సంఘాల అధ్యక్షురాలు నీల రేణుక,మహిళా గ్రూప్ సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టియుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ..




**నిజాంపేట,డిసెంబర్30 (సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో మంగళవారం మండల విద్యాధికారి యాదగిరి చేతుల మీదుగా ఎస్టియుటిఎస్ జిల్లా డైరీ,నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట మండలఎస్టియు అధ్యక్షులు గుడ్ల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి సంపత్,కార్యవర్గ సభ్యులు మహేష్,నగేష్, భాస్కర్,రవికుమార్,రజిత, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 31 డిసెంబర్ 2025

# అత్తాపూర్ లో జింకమాంసం కలకలం..
# నిందితుల గుట్టురట్టు చేసిన పోలీసులు





మాంసం అమ్ముతున్నవ్యక్తి అరెస్ట్..

**రాజేంద్రనగర్,డిసెంబర్30(సూర్యరేఖ)** అత్తాపూర్ లో జింక మాంసం అమ్మడం కలకలం సృష్టించింది.రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పరిధిలోని సులేమాన్ నగర్ లో ఓ ఇంటిలో జింక మాంసం అమ్ముతుండటం సంచలనం రేపింది.అక్కడ జింక మాంసం అమ్ముతున్న ఓవ్యక్తిని ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి నుంచి భారీగా మాంసం,ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. నిందితుడిని అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు.సులేమాన్ నగర్ కు చెందిన మహ్మద్ ఇర్ఫానుద్దీన్ అనే వ్యక్తి తన నివాసంలో రహస్యంగా జింక మాంసం విక్రయిస్తున్నాడనే సమాచారం పోలీసులకు అందింది.ఈ క్రమంలో ఎస్వోటీ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ సోదాల్లో నిందితుడి వద్ద సుమారు 15 కిలోల జింక మాంసం దొరికింది.కేవలం మాంసమే కాకుండా..అటవీ జంతువులకు సంబంధించిన తోలు(చర్మం),తలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు..నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.ఈ జింకలను వనపర్తి జిల్లాలోని పెబ్బేరు ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు నిందితుడు అంగీకరించాడు.పెబ్బేరు పరిసర అటవీ ప్రాంతాల్లో జింకలను వేటాడి..అక్కడి నుంచి గుట్టుచప్పుడు కాకుండా వాహనాల్లో హైదరాబాద్ కు రవాణా చేస్తున్నారు.నగరానికి తీసుకువచ్చిన తర్వాత వాటిని వధించి..కిలో మాంసాన్ని సుమారు రూ.800లకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.కేవలం ధనార్జనే ధ్యేయంగా ఈ అక్రమ దందా సాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఈ కేసులో ఇర్ఫానుద్దీను ప్రధాన నిందితుడిగా భావిస్తున్నప్పటికీ..దీని వెనుక పెద్ద ముఠా ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు.పెబ్బేరులో జింకలను వేటాడేది ఎవరు.?వేటగాళ్లకు,నగరంలోని విక్రేతలకు మధ్య ఉన్న సంబంధాలు ఏమిటి.?.ఈ సరఫరా గొలుసులో ఇంకా ఎవరెవరు ఉన్నారు.? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.కేవలం ఒకే చోట కాకుండా నగరంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఈ మాంసం సరఫరా అవుతోందా అనే అంశాన్ని అత్తాపూర్ పోలీసులు ఆరా తీస్తున్నారు.ప్రకృతి సంపదైన వన్యప్రాణులను పొట్టనబెట్టుకుంటూ సాగుతున్న ఇలాంటి అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## పొట్ట శేఖర్ నాగమణి సహకారంతో సాయిభోజన్







**బెల్లంపల్లి,డిసెంబర్30(సూర్యరేఖ)** బెల్లంపల్లి రైల్వే స్టేషన్ వాస్తవ్యులు పొట్ట శేఖర్ నాగమణి దంపతుల ఆర్థిక సహకారంతో వైకుంఠ ఏకాదశి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సాయిభోజన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాయిజమ్మ సాయిసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం గర్భిణులు,బాలింతలు డయాలసిస్ రోగులు,అన్నార్తులకు భోజనం అందజేశారు. అన్నదానాన్ని వినియోగించుకున్న రోగులు,ఆసుపత్రి సిబ్బంది ట్రస్ట్ నిర్వాహకులకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.పవిత్ర వైకుంఠ ఏకాదశి నాడు ఆసుపత్రిలో ఉన్న అవసరమైన వారికి అన్నదానం చేయడం దైవ సేవగా భావిస్తున్నామని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు,సేవకులు పాల్గొన్నారు.అన్నదానం,సేవా కార్యక్రమాలకు సహకరించదలచిన వారు ట్రస్ట్ మేనేజర్ 8106550532,ఫౌండర్స్ 9959269975, 9949041595లను సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

### శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)**వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నాచారం హెచ్ఎంటి నగర్ లోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కలియుగ దైవం శ్రీవెంకటే శ్వర స్వామి వారి దర్శనం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్,సంఘం యాదగిరి, సంపత్ యాదవ్, శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర రావు.జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు కిటకిటలాడిన ఆలయాలు

**నిజాంపేట,డిసెంబర్30 (సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలను కిటకిటలాడాయి. ఈ మేరకు మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీతిరుమలనాథ దేవాలయంలో మంగళవారం ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించామని ఆలయ ఈవో రవి కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రతి సంవత్సరం తిరుమల స్వామి వారిని గ్రామ ప్రజలే కాకుండా చుట్టుమూట్టు గ్రామ ప్రజలు విచ్చేసి స్వామివారి కృపాకు పాత్రులయ్యారని తెలిపారు.దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను అందించి సకల వసతులను కల్పించామన్నారు.ఈ ప్రాంతంలో ఉత్తర ద్వారం గల శ్రీ తిరుమల స్వామి వెంకటేశ్వర ఆలయం ప్రసిద్ధిగాంచిందని కోరిన వారికి కోరికలను తీర్చే కొంగు బంగారం బండా తిరుమలేశుడని స్వామివారిని దర్శించుకోవడానికి



తెల్లవారుజాము నుండి ఆలయానికి చేరుకొని ఆ తిరుమల స్వామినాథునికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆ స్వామివారి అనుగ్రహం గ్రామ మండల ప్రజలపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులువెంకట రామ్మోహన్ శర్మ,ఆలయ చైర్మన్ రామ్ రెడ్డి,డైరెక్టర్లు బాజా రమేష్, రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### కళాజాత ద్వారా బ్యాంక్ సేవల గురించి అవగాహన కార్యక్రమం..

**నిజాంపేట,డిసెంబర్30(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం రోజున నిజాంపేట బ్రాంచ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అవగాహన సదస్సు నస్కల్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కళాజాతి బృందంతో బ్యాంక్ మేనేజర్ రాజకుమార్ మాట్లాడుతూ...బ్యాంకు సేవలపై, ఇన్సూరెన్స్,ప్రైవేటు బ్యాంకులలో జరిగే మోసాలు సైబర్ మోసాలు రైతులకు,పంట రుణాలు, తీసుకున్న రుణాలు



సకాలంలో చెల్లించాలి,ప్రతి ఒక్కరూ ఖాతాలు ఉన్న అందరు కూడా ఇన్సూరెన్స్ లు చేసుకోవాలి,నిజాంపేట్ బ్రాంచ్ మేనేజర్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కళాజాతి బృందం మరియుఛానల్ మేనేజర్ వెంకటేష్ బ్యాంకు మిత్ర పిట్ల మౌనిక పాల్గొన్నారు.

### ఉప్పల్ జోనల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)** ఉప్పల్ జోన్ ఏర్పడిన తర్వాత జోనల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రాధికాగుప్తాని మంగళవారం రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్ సంబంధించి పలు అంశాలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు,బిజెపి సీనియర్ నాయకులు బండారు వెంకట్రావు,సెన్సార్ బోర్డు నెంబర్ ముత్తినేని జగదీష్,సంకూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి నుండి నిజాంపేట కు బస్సు పునరుద్ధరించాలని వినతి..



**నిజాంపేట,డిసెంబర్30(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామ నూతన సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మాగౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి మంగళవారం కామారెడ్డి ఆర్టీసీ డిపోకు వెళ్లి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందించారు.డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ గతంలో రోడ్డు బాగు లేనందున నిలుపుదల చేశామన్నారు.త్వరలో బస్సు పునరుద్ధరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేశెట్టి లింగం,వార్డు సభ్యులు ఎండి రహీం, ఎండి.షానమాదు,మద్దికుంట శ్రీనివాస్,మెట్టు వెంకట్,నాతివంశీ, సద్దాం,దేవరాజు,కమ్మరి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

### యూరియా అప్ పై రైతులకు అవగాహన..



**నిజాంపేట,డిసెంబర్30(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం రైతు వేదిక లో యూరియా అప్ పై రైతులకు ఏడిఏ రాజనారాయణ అవగాహన కల్పించడం జరిగింది.యూరియా అప్ ద్వారా రైతులు ఇంటి నుండే తమ సెల్ ఫోన్ ద్వారా యూరియా బస్తాలను బుక్ చేసుకొని తమ విలువైన సమయాన్ని ఇతర పనులు చూసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. దీనిలో ఓటీపీ విధానం ప్రవేశపెట్టడం జరిగిందని, రైతులు ఈఅప్ వాళ్లు వేయబోయే పంటలను ఇందులో పేర్కొనాలి.అలాగే తమకు అందుబాటులో ఉన్న షాపులలో యూరియాను బుక్ చేసుకోవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,విస్తీర్ణ అధికారులు శ్రీలత,శ్రీనివాస్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసీత రామచంద్రస్వామి ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు



**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉప్పల్ శ్రీరామకాలనీ లోని శ్రీసీత రామచంద్ర స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు మోత్కూరి రాఘవదాస్ శర్మ,మోత్కూరి కృష్ణ శర్మ ,మోత్కూరి ప్రసాద్,మోత్కూరి హరీష్ విజయేంద్ర ,మోత్కూరి అక్షయ్ శర్మ ,నెల్లూరి మల్లికార్జున్ శర్మ,సల్లా ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రాణాలకు అపాయంగా మారిన కోనోకార్పస్ చెట్లను మల్లాపూర్ పరిసరాలలో దయచేసి తొలగించండి

నెమలి అనిల్ కుమార్

## అర్బన్ బయోడైవర్సిటీ అధికారులను కోరిన నెమలి అనిల్ కుమార్

## శక్తిసాయినగర్ కాలనీ పార్క్ లోని ప్రాణాంతకమైన కోనోకార్పస్ చెట్ల తొలగింపు..




**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)**శక్తి సాయి నగర్ డివిజన్ లోని శక్తిసాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జెస్సి,ప్రధాన కార్యదర్శి సుధాకర్, కాలనీ వాసుల ఫిర్యాదుల మేరకు శక్తిసాయినగర్ కాలనీ పార్క్ లో గత ప్రభుత్వం పార్క్ సుందరీకరణకు వాడిన కోనోకార్పస్ చెట్ల వలన కాలనీలో పలువురికి శ్వాస సంబంధిత వ్యాధులు రావడంతో అనారోగ్యానికి గురి చేసే ఈ చెట్ల తొలగించాలని కోరడం జరిగింది.వెంటనే సంభందిత యుబిడి అధికారులకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం పార్క్ లోని కోనోకార్పస్ చెట్లను తొలగించడం జరిగింది.

**-కోనోకార్పస్ చెట్టు అంటే ఏమిటి.?**

కోనోకార్పస్ అనేది ఒక ప్రమాదకరమైన మరియు ప్రాణాంతకమైన చెట్టు,ఈ చెట్లు సిఓ-2 వాయువును వదిలి జీవులను శ్వాసకోశ సమస్యలకు గురిచేసి అనారోగ్యానికి గురి చేస్తాయి.ఇవేకాకుండా చెట్టుతో పర్యావరణానికి విఘాతం,దుష్పరిణామాలు అలాగే కేబుల్,డ్రైనేజీ మంచినీటి పైపులైన్లకు లక్షల్లో నష్టం చేసే చెట్టు ఈ కోనోకార్పస్ చెట్టు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో జరిపిన హరితహారం కార్యక్రమానికి ఎక్కువ శాతం ఈ కోనోకార్పస్ చెట్లనే వాడడం గమనార్హం అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.రాజేష్,రాకేష్ యాసీన్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్ట్ పార్టీ రాజేంద్రనగర్ మండల కౌన్సిల్ కార్యదర్శి కన్యాగారి నర్సింహ్మారెడ్డి



**రాజేంద్రనగర్,డిసెంబర్29(సూర్యరేఖ)**ప్రజలు మంచినీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ రాజేంద్రనగర్ మండల కౌన్సిల్ కార్యదర్శి కన్యాగారి నర్సింహ్మారెడ్డి అన్నారు.ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో జలమండలి జనరల్ మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మంచినీటి కొరత సమస్యలను ప్రజలకు వివరించారు.అందులో భాగంగా వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...మండల పరిధిలోని పహడీ మునోహర్ మజీద్ దగ్గర ప్రాంతంలో త్రాగే మంచి నీళ్లను గత నాలుగు నెలలుగా అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో అరగంట మాత్రమే సరఫరా చేయడం జరుగుతుందన్నారు.అక్కడి ప్రాతం ప్రజలకు రాత్రి పూట నిద్ర లేకుండా చేయడమే కాకుండా,అక్కడ నివసించే వాళ్ళు కొందరు వ్యక్తులు తమకు ఇంటికి మాత్రమే నీరు వచ్చేలా చేస్తుండటంతో అక్కడి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందరికి నీళ్లు అందేలా,రాత్రి పూట కాకుండా గతంలో ఏ విధంగా ఉదయం 10గంటల సమయంలో నీళ్ళను వదిలారో అదే విధంగా వదులాలని కోరారు.ప్రజల విన్నపంను దృష్టిలో పెట్టుకొని అక్కడి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఇంతకు ముందులాగే త్రాగేనీళ్ళను వదలాలని విజ్ఞప్తి చేశామని వివరించారు.ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేకలు గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**మందమర్రి,డిసెంబర్30(సూర్యరేఖ)**మండలంలోని శంకర్ పల్లి, చిర్రకుంట గ్రామాలలో మంగళవారం ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.తెలంగాణ పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శంకర్ పల్లి,చిర్రకుంట గ్రామాలలో గల 580 మేకలకు,420 గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ చేశారు.శంకర్ పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల వెంకటేష్ పాల్గొనగా,చిర్రకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ రాంటెంకి శ్రీలత పాల్గొని మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల పశువైద్యధికారి డా.తిరుపతి మాట్లాడుతూ... గొర్రెలకు మేకలకు నట్టల మందు త్రాగించటం వలన కలుగు ప్రయోజనాలు తెలియ చేశారు. నట్టలు (పరాన్నజీవులు)రక్తహీనత బలహీనతకు కారణమవుతాయని,నట్టల నివారణ వల్ల పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు బరువు పెరుగుదల పాల ఉత్పత్తి,నట్టల వల్ల కలిగే రోగాలు, మరణాలు తగ్గుతాయని తెలిపారు.ప్రతి పెంపకదారుడు శాఖ సూచనల మేరకు కాలానుగుణంగా డీవర్మింగ్ చేయించుకోవాలని కోరారు.ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల నివారణ మందును రైతులు తీసుకుని ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగపరుచుకొని గొర్రెల మేకల పెంపును అభివృద్ధి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఎ కృష్ణవేణి, గోపాల,మిత్ర రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా మహిళా భక్తుల భద్రత కోసం షిటీమ్ డెకాయ్ ఆపరేషన్లు



**మంచిర్యాల,డిసెంబర్30(సూర్యరేఖ)**వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం ప్రముఖ దేవాలయాల్లో భారీగా మహిళా భక్తులు,బాలికలు వచ్చిన నేపథ్యంలో మహిళలపై వేధింపులు అరికట్టడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షిటీమ్‌లు ప్రత్యేక డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయని మంచిర్యాల జిల్లా షిటీమ్ ఇంచార్జి ఎస్సై ఉషారాణి తెలిపారు.దేవాలయ పరిసరాలు,లైన్లు,బస్ స్టాండ్లు, పార్కింగ్ స్థలాలు,షాపింగ్ ఏరియాల్లో సివిల్ డ్రెస్‌లో షిటీమ్ సిబ్బందిని మోహరించి గుంపుల్లో కలిసిపోయి పర్యవేక్షించారని తెలిపారు.మహిళా భక్తులపై అసభ్యంగా ప్రవర్తించడం,మొబైల్ ఫోన్లలో గుప్తంగా ఫోటోలు/వీడియోలు తీయడం, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామని భక్తులు,మహిళలు ఏవిధమైన వేధింపులు ఎదురైన వెంటనే డయల్ 100,షిటీమ్ వాట్సాప్ నంబర్ 6303923700ద్వారా సమాచారం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మహిళలు, బాలికలు భయంలేకుండా రద్దీ ప్రదేశాల్లో తిరగగల వాతావరణం కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించబోయే ముందు వచ్చేది వైకుంఠ ఏకాదశి..

గంజి రఘునాథ్



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్30(సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారని,శ్రీమహావిష్ణువు వైకుంఠం నుంచి మూడు కోట్ల దేవతలతో కలిసి భోలోకానికి దిగి వచ్చినందువల్ల దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరొచ్చినట్లు చెబుతారని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు గంజి రఘునాథ్ పేర్కొన్నారు.ముక్కోటి ఏకాదశి పర్వదినమని పురస్కరించుకోని రాంసింగ్ పురలోని బాలాజీ వెంకటేశ్వర స్వామిని గంజి రఘునాథ్ దర్శించుకొని ప్రత్యేక పూజా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఏడాదిలో 24 ఏకాదశులు వస్తాయని,అయితే సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించబోయే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అంటారని,సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశించిన తర్వాత మకర సంక్రమణం వరకు ఉండే మధ్య కాలంలో ముక్కోటి ఏకాదశి పరిగణంలోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కుందన్ లాల్ సింగ్,సురేందర్ సింగ్,డిజ్వర్ సింగ్,నితీష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులను సన్మానించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి.



**కామారెడ్డి,డిసెంబర్30(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో రాజంపేట మండల తలమడ్ల గ్రామానికి చెందిన ఇటీవల గెలుపొందిన తలమడ్ల వార్డు మెంబర్లు కామాపురం సురేష్,రంగా రేవతి కిషన్, పెట్టిగాడి రాజమణి యశ్వంత్,వేణుచారి యూత్ అధ్యక్షులు గంగారాం,వార్డు సభ్యులకు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శాలువాతో సత్కరించారు.అనంతరం మాట్లాడుతూ...గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ బలబడింది,సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్కీంలు ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు,జూలూరు సుధాకర్,సేవాదళ్ అధ్యక్షులు నర్సుల మహేష్, బండారి శ్రీకాంత్, పాల్గొన్నారు


## ఉత్తర ద్వారలో మహావిష్ణు దర్శనం మోక్షం లభిస్తుంది..

దేవర శ్రీనివాస్



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్30(సూర్యరేఖ)** వైకుంఠ ఏకాదశి పర్వదినాను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ కార్వాన్ విశ్వేశ్వర్ నగర్ శ్రీరామ దేవాలయంలో మహా విష్ణువును దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైకుంఠ ఏకాదశి శ్రీమహావిష్ణువుకు ఎంతో విశిష్టమైనదని,ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటే చాలు మోక్షం ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకంమని,అందుకే ముక్కోటి ఏకాదశి రోజు తెల్లవారుజాము నుంచే ఉత్తర ద్వార దర్శనం కోసం ఎదురుచూస్తుంటారన్నారు.ఈ సందర్బంగా సందర్బముగా ఆలయ ప్రతినిధి వెంకటేష్ ఆలయ దేవర శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి,పూజలు నిర్వహించి,తీర్ధ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ సాగర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5లక్షల విలువచేసే వెండి ఆభరణాల వితరణ



**రాజేంద్రనగర్,డిసెంబర్30(సూర్యరేఖ)**వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం కన్నుల పండుగగా జరిగాయి.అత్తాపూర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో టీఎన్జీవోస్ కాలనీలో వెంకన్న గుట్టపై గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉత్తర ద్వారం ద్వారా వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఆదర్శకాలనీలోని జయదేవ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బి.సంతోష్ కుమార్ దంపతులు స్వామివారికి రూ.ఐదు లక్షలు విలువచేసే రెండు కిలోల వెండి ఆభరణాలను బహూకరించారు.ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.

## వెంకటేశ్వర స్వామికి గంధమల్ల ఆనంద్ గౌడ్ పూజలు ..



**నాంపల్లి,హైదరాబాద్, డిసెంబర్30(సూర్యరేఖ)** ముక్కోటి ఏకాదశి సందర్భంగా భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలసి చార్మినార్ వద్ద వెంకటేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం గంధమల్ల ఆనంద్ గౌడ్ ను ఆలయ నిర్వాహకులు సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు బిజెపి ఓబీసీ మోర్చారాష్ట్ర కార్యాలయ సహాకార్యదర్శి ప్రభుపూజారి,పారాసాని వెంకటేష్ తదితర రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.

# వండ్రికల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ తనిఖీ

**అసహనం వ్యక్తం చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.**



**కామారెడ్డి,డిసెంబర్30(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం వండ్రికల్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను వరండాలో కూర్చోబెట్టి తరగతులు నిర్వహిస్తున్న విధానంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు తగిన తరగతి గదుల్లోనే బోధన జరగాలని స్పష్టం చేశారు.అలాగే పాఠశాల ఆవరణ చుట్టూ చెత్తా చెదారం పేరుకు పోయి ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల పరిసరాలు శుభ్రంగా పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం తయారు చేస్తున్న వంట గదిని కలెక్టర్ పరిశీలించి భోజన నాణ్యత,పరిశుభ్రత ప్రమాణాల పై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు పోషకాహారం అందేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారికు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.శానిటేషన్ లో నిర్లక్ష్యం వహించిన పంచాయితి సెక్రటరి వెంకటాచారికి నోటీసులు జారీ చేయాలని పంచాయతీ అధికారి మురళీని కలెక్టర్ ఆదేశించారు. ప్రైమరీ స్కూల్ లో అందించిన ఫ్రీస్కూల్ కిట్ మెటీరియల్ చిన్నారులకు అందుబాటులో ఉంచాలని,అన్ని ప్రైమరీ స్కూల్ లో ఫ్రీస్కూల్ కిట్ చిన్నారులకు ఉపయోగపడేలా ఉపయోగించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, డీఈవో రాజు,ఆర్డీఓ సురేందర్, డిపో మురళి,తహసిల్దార్ రేణుక, ఎంపీడీఓ సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసీఏఆర్ లో స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం





**రాజేంద్రనగర్,డిసెంబర్30(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి-భారతీయ వరి పరిశోధనా సంస్థలో స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా స్వచ్ఛత క్యాంపెయిన్-కమ్-అవగాహన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్రిత ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు వీఐపీలు,వీవీఐపీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా అత్తాపూర్లోని పెద తాళ్లకుంట (మున్సిపల్ పార్క్)పరిసర ప్రాంతాల్లో నిర్వహించారు.శుభ్రత ప్రాముఖ్యత,ప్లాస్టిక్ వినియోగం వల్ల సమాజం వ్యవసాయంపై కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.నివాస ప్రాంతాలు,మున్సిపల్ పార్కును శుభ్రం చేస్తూ ప్రజల్లో స్వచ్ఛతపై చైతన్యం కలిగించారు.ఈ కార్యక్రమానికి ఐకార్-భారతీయ వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల బృందం నాయకత్వం వహించింది.ఐకార్ భారతీయ వరి పరిశోధనా సంస్థ డాక్టర్ ఆర్ఎం.సుందరం,నోడల్ ఆఫీసర్ డాక్టర్ వి.చిన్నబాబు నాయక్,ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ చిత్రశంకర్,సైంటిస్ట్ డాక్టర్ వై.పాపారావు,డీడీఓ అపర్ణ దాస్,యూడీసీ జశ్వంత్ కెలు పాల్గొన్నారు. దీంతో పాటు అత్తాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ మోంద్ర సంగీత నరగూడెం మల్లారెడ్డి మోంద్ర కొమరయ్య గుడిసె యాదయ్య సుల్గే వెంకటేష్ ఎస్.విజయ్ కుమార్ రావుల జగన్ తదితర స్థానిక నాయకులు సుమారు 200 మంది స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత పర్యావరణ పరిశుభ్రత,స్వచ్ఛ భారత్ మిషన్లో భాగమైన స్వచ్ఛత పఖ్వాడా లక్ష్యాలు వ్యర్థాల సురక్షిత నిర్వాహణ పద్ధతులు,ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాల బాధ్యతాయుత వినియోగంపై అవగాహన కల్పించారు.నివాస ప్రాంతాలు,పెద్ద తాళ్లకుంట మున్సిపల్ పార్కులో శుభ్రత కార్యక్రమం చేపట్టారు.ఐకార్ భారతీయ వరి పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం. సుందరం కార్యక్రమానికి మార్గదర్శనం చేశారు. స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహక బృందాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది ప్రజలు,సంస్థ శాస్త్రవేత్తలు,అతిథి శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.అనంతరం అత్తాపూర్ లోని నివాస ప్రాంతాలు,పెద్దతాళ్లకుంట మున్సిపల్ పార్క్ శుభ్రపరిచారు.రోజువారీ జీవితంలో మరియు పరిసరాల్లో శుభ్రత పాటించేందుకు ప్రజలకు అవగాహన కలిగించింది.స్వచ్ఛ భారత్ మిషన్లో స్వచ్ఛత పఖ్వాడా ప్రాముఖ్యతపై ప్రజలకు స్పష్టత ఏర్పడింది.ప్లాస్టిక్ వ్యర్థాల సురక్షిత వినియోగంతో సహా స్థిరమైన వ్యర్థ నిర్వహణపై అవగాహన పెరిగింది.శుభ్రమైన, పచ్చదనంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందింది.

# కామారెడ్డి జిల్లాలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**కామారెడ్డి,డిసెంబర్30(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామిఆలయానికి భక్తులు బారులు తీరారు.ఉదయం నుంచి భక్తులు పోటెత్తగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు స్వామివారికి అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు. ముక్కోటి దేవతలు భూలోక ఆగమనంతో భక్తులు దర్శించుకోవడానికి ఇంటిల్లిపాది తరలివచ్చారు వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారా దర్శనం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకంతో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించారు

# కరాటేలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం



**రాజేంద్రనగర్,డిసెంబర్30(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ విద్యలపై కనీస అవగాహనను కలిగి ఉండాలని కరాటే బ్లాక్ బెల్ట్ చీఫ్ ఎగ్జామినర్ ఇంద్రసేన అన్నారు.వారియర్స్ కరాటే ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 26,27,28 తేదీలలో బుద్వేల్ కు చెందిన 16 విద్యార్థులు శిక్షణ పొంది,బ్లాక్ బెల్ట్ ఎగ్జామినేషన్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇలాంటి కరాటేలో పాల్గొని బహుమతులు అందించడం సంతోషంగా ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ బలేశ్వర్,ఎగ్జామినేర్ నందులాల్ మూడు రోజులు వాళ్ళ ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాహుల్,సంకీర్త్,విశాల్ జస్వంత్,శివరాం,ప్రేమ్ కుమార్,నంద వర్ధన్,బిపిన్, చంద్రకాంత్,సాయి చరణ్,కార్తీక్,రిషిత్ అక్షయ్,ప్రణబ్,అశ్విన్,రవి,కిరణ్లు పాల్గొన్నారు.అమీర్ పేట్ లో శివాజీ ఫంక్షన్ హాల్లో సుమారు 70మంది పిల్లలు పరీక్షలు ఇచ్చారు.అందులో బుద్వేల్ కు చెందిన 16మంది పాల్గొని సత్తా చాటారు.

## 1వ తేదీన శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజ, టి.పి.ఎస్ బ్రదర్స్ ఆహ్వానం..



**నాంపల్లి,హైదరాబాద్, డిసెంబర్30(సూర్యరేఖ)** కార్వాన్,కుంరాజీగూడ ప్రాంతంలోని పంచ లింగేశ్వర స్వామి దేవాలయములో ఠాకర్ పురుషోత్తం శంకర్ బ్రదర్స్ ఆద్వర్యం లో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంర పుష్య మాస శుద్ధ త్రయోదశి, నూతన సంత్సరం జనవరి 1వ తేదీ గురువారం ఉదయం 10 గం.ల నుండి శ్రీఅయ్యప్ప స్వామి మహాపడిపూజ జరుపబడునని సంఘ సేవకులు వ్యాపార వేత్త దేవి శంకర్ ఠాకర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా దేవి శంకర్ మాట్లాడుతూ. శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజా కార్యక్రమములో అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు,భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీఅయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి చేశారు.

## యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు మేలు..

**వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్**



**చెన్నూర్,డిసెంబర్30(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా యాసంగిలో మక్కజొన్న,జొన్న పెసర,మినుము,నువ్వులు మరియు పొద్దుతిరుగుడు మొదలగు పంటలకు అనుకూలమని నీటి సౌకర్యం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా సాగు చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్,రైతులు పాల్గొన్నారు.

## ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ విస్తరణలో భాగంగా ఏర్పడిన ఉప్పల్ జోనల్ కు నూతనంగా విచ్చేసిన జోనల్ కమీషనర్ మేడం రాధికగుప్తాని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి చిలుకనగర్ బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ,పాల్వంచ విట్టల్,సంగి స్వామియాదవ్,రామరాజు యాదవ్, ఓర్సు శేఖర్,శామీర్పేట చంద్రయ్య,దాసరి యాదగిరి, ముత్యాల కృష్ణరెడ్డి,రాజేష్ వాసు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ గూడలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..



**రాజేంద్రనగర్,డిసెంబర్30 (సూర్యరేఖ)** అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ చైతన్యవిల్లాస్ కాలనీ హనుమత్ సేవిత శ్రీసీతారామ చంద్రస్వామివారి దేవస్థానంలో ఈ ధనుర్మాసోత్సవాలలో భాగంగా మంగళవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని కన్నులపండువగా అలంకరించబడింది. ఉదయం 4గంటలకు తిరుప్పావై సేవాకాలం అనంతరం పల్లకీసేవ నిర్వహించారు.స్వామివారు పురవీధుల్లో ఊరేగుతూ అందరిని కటాక్షిస్తూ, తనను కన్నులారా చూడాలని కాంక్షించే భక్తులకు ఆలయంలో ఉత్తరద్వారంనుండి దర్శనమిచ్చారు.ఈ ఆలయంలో ప్రతిరోజు తిరుప్పావై పఠనం,సాయంకాలం తిరుప్పావై ప్రవచనం ఈ నెల రోజులు నిర్వహించబడుతున్నాయి.ఈ శ్రావణమాసంలో ప్రథమ వార్షికోత్సవం జరుపుకున్న ఈ ఆలయం దాదాపు పదిహేనేళ్ళకు పైగా ప్రత్యేక నేపథ్యం కలది.భక్తులను స్వామి తన చల్లనిచూపులతో నిత్యం అనుగ్రహిస్తూ కాపాడుతున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు శాంతిలాల్ జోషి,శ్రీనివాస్,శ్రీ హరి,శ్రీనివాస్,రాజేష్ కుమార్, ఆదర్శ్ శుక్లా,పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





**ఆలయ వ్యవస్థాపకులు,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్30(సూర్యరేఖ)**ఆ వైకుం ఠేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆలయ వ్యవస్థాపకులు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి అన్నారు. ఉప్పర్ పల్లి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. అందులో భాగంగా సామ భూపాల్ రెడ్డి,ఇందిర దంపతుల నేతృత్వంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఘనంగా నిర్వహించుకున్నారు.ఆలయ వ్యవస్థాపకులు సామ భూపాల్ రెడ్డి కుమారుడు తేజ్ పాల్ రెడ్డి,కోడలు అఖిల,మనువడు త్రిదరెడ్డిలు ఈ పర్వదిన వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం స్వామివారి పల్లకి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో కొనసాగింది.

# రాజేంద్రనగర్ లో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు




**రాజేంద్రనగర్,డిసెంబర్30(సూర్యరేఖ)** ముక్కోటి వైకుంఠ ఏకాదశి హరిహర క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలు రాజేంద్రనగర్ లో ఉదయం 5 గంటలకు సుప్రభాతం పల్లకి సేవ వేలాదిగా భక్తులు సందర్శించుకోవడం జరిగింది.దూర ప్రాంతం నుంచి స్వామివారి దర్శనానికి రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ముత్తు యాదవ్,కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కమిషనర్ సురేందర్ రెడ్డి,వారి సిబ్బందితోపాటు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గోషామహల్ గోల్కొండ జిల్లా ఇంచార్జ్ శ్రీధర్,స్వామి,ఈ వేణుగోపాల్,డి యాదగిరి వి రామకృష్ణ,వై హరగోపాల్,కె రాము యాదవ్ కే రఘు గౌడ్,కె నారాయణ ముదిరాజ్ ఎం మధుసూదన్ యాదవ్, బి బాలకృష్ణ,ఇ.వేణు గోపాల్,దేవాలయ ప్రధాన చారి,అనంత చారి రెండవ డీఈఓ మోహన్ రావు,అన్ని డిపార్టుల డిపార్ట్మెంట్ల సిబ్బంది చాయసాకలతోని ముక్కోటి వైకుంఠ ఏకాదశి పండుగకు సహకరించిన వాళ్ళందరూ కూడా దేవాలయాలకు తరపున హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అగ్రో రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**కొల్చారం,డిసెంబర్30(సూర్యరేఖ)** ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాలు రికార్డులు,స్టాక్ రిజిస్టర్లు,ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు,అధిక ధరలకు విక్రయాలు,బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని,కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు,ధరల పట్టిక, జిల్లా,రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా




ప్రదర్శించాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు7,3 43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,146 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా మెడికల్ కాలేజీ,ఆస్పత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్30 (సూర్యరేఖ)** మంగళవారం అప్పక్ పల్లి గ్రామం దగ్గర జిల్లా మెడికల్ కాలేజీ,ఆస్పత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ(హెచ్ డిసి)సమావేశంలో పాల్గొన్న మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆస్ప త్రికి సంబందించిన పలు అంశాలపై చర్చించారు.సిబ్బంది నీటి సమస్య పరిష్కారం కోసం కోరగా ఇదే రోజు బోర్ వేయిస్తానని శివకుమార్ రెడ్డి చెప్పారు.రేడియాలజిస్ట్ లేని కారణంగా సేవలు నిలిచి పోయాయని తెలపగా ఇద్దరు రేడియాలజిస్ట్ లను అందుబాటులోకి తెస్తామని తెలిపారు.ప్రజలకు అందించే వైద్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కాలేజ్ భవనం నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు.అలాగే మిగతా అంశాల మీద చర్చించారు.ఏ సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్ కుమార్,డిఎం హెచ్ ఓ మోహన్,సూపరింటెండెంట్ ఆదిత్య, మల్లికార్జున్,సిఎస్ ఆర్ఎంఓ శ్రీనివాస్, హెచ్ డిసి సభ్యుడు కోర్వర్ కృష్ణ,డాక్టర్లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు



**ఖమ్మం,డిసెంబర్30(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో పుల్లయ్య బంజర్ రామాలయంలో ఖాన్ ఖాన్ పేట రామాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఎక్కువ జామున మూడు గంటల నుండి ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గోవింద నామస్మరణతో మారుమోగేలా జపించారు.ఈ సందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని పురవీధులలో ఊరేగింపుల నిర్వహించి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అర్చకులు మరియు సూపర్వైజర్,ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగ (కాంగ్రెస్ రంగ) పాలకమండలి సభ్యులు మరియు గ్రామ పెద్దలు గుర్రం శ్రీనివాసరావు దోసపాటి శ్రీనివాసరావు,మరెళ్ళ శ్రీనివాసరావు, సిద్ధంశెట్టి మధు,చలవాది నగేష్,బయ్యారపు నరేంద్ర, రాథోడ్ శ్రీనివాసరావు మీడియా,ఇమ్మడి చిన్న భద్రరావు,తోట సుబ్బారావు,పొన్నూరు వెంకటేశ్వరరావు పెద్ద బోయిన శ్రీనివాసరావు, చారుగుండ్ల అచ్యుత,చారుగుండ్ల మురళి, మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన కల్లూరు ఏసీపీ



**ఖమ్మం,డిసెంబర్30(సూర్య రేఖ) :** కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ కల్లూరు పోలీస్ స్టేషన్ ను మంగళవారం సందర్శించారు.మంగళవారం పోలీసుస్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వాహణ,పోలీసుల పనితీరు విచారణ నివేదికలు,సీసీటీఎన్ఎస్ అప్లోడ్,జనరల్ డైరీ రికార్డులను,సీజ్ చేసిన వాహనాలు,పరిసరాలను పరిశీలించారు.నేరాలను అదుపు చేసేందుకు పోలీసులు దృష్టి పెట్టాలని,రౌడీషీటర్లు,హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు.గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు.నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందించాల్సిన సమయం,పెండింగ్ కేసులు పరిశీలించారు.విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

-నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్30 (సూర్యరేఖ)** నూతన సంవత్సర వేడుకలు నారాయణపేట జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ"డాక్టర్ వినీత్ తెలిపారు.జిల్లా ప్రజలం దరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ. డిసెంబర్31రాత్రి జాతీయ రహదారి ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించ బడ్డాయని ఎస్పీ పేర్కొన్నారు.ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడప వద్దని మితిమీరినవేగంతో ద్విచక్ర వాహనాలు నడిపిప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచే యవద్దన్నారు. మద్యం దుకాణ దారులు నిర్ణీతసమయం వరకేవిక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించు కునేలా స్నేహ పూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు యువతకు సూచించారు.మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీటీమ్స్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా ట్రాఫిక్,టాస్క్ ఫోర్స్ షీటీమ్స్ పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధంఉం టుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బార్లు,వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని,మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలుకట్టు దిట్టంగా అమలు చేస్తామని,మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటామని



తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల పై విస్తృత అవగాహన కల్పించాలి

## డ్రగ్స్ నిషేధం సామాజిక బాధ్యతగా గుర్తించాలి..

## జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్30 (సూర్యరేఖ)** మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించి నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారులను





ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదక ద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్ గా ఉందని చెప్పారు.మన జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు చేసిన సంఘటనలు ఉన్నాయా అని డీఏవో జాన్ సుధాకర్ ను ప్రశ్నించగా అలాంటి సంఘటనలు ఏమీ లేవని ఆయన తెలిపారు.జిల్లా లోని అన్ని జూనియర్,డిగ్రీ కళాశాలలతో పాటు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల,ఇంజనీరింగ్,పాలిటెక్నిక్ కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి,ఆయా కమిటీల నేతృత్వంలో మాదక ద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.మన జిల్లాలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్,డిగ్రీ,జూనియర్ జూనియర్ కళాశాల లోనే కాకుండా పాఠశాలలలోనూ మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ...గత నవంబర్ నెలలో పట్టణంలో 12 కిలోల గంజాయి పట్టుకుని 17మంది పై కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.అయితే స్థానిక సంస్థల ఎన్ని కలలో బిజీగా ఉన్నా...పోలీస్ స్టేషన్ ల వారీగా విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అంతేకాకుండా టాస్క్ ఫోర్స్ పోలీసుల నిఘా పెట్టడం జరిగిందని,షీ టీమ్ నేతృత్వంలోనూ అవగాహన కార్యక్ర మాలు చేపట్టినట్లు,విస్తృతంగా వాహనాల తనిఖీలు,సరిహద్దు చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు డీ.ఎస్పీ వివరించారు.ఇదే తరహాలో కొత్త సంవత్సరంలో యాంటీ డ్రగ్స్ పై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో సంబంధిత శాఖల వారీగా చేపడుతున్న కార్యక్రమాల ఫోటోలు, పత్రికల్లో వచ్చిన క్లిప్పింగ్స్ ను స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో నుంచి అడుగుతున్నార ని,ఇకపై చేసే అవగాహన కార్యక్ర మాలు,సదస్సుల వివరాలను నార్కోటిక్ బ్యూరో కు పంపించాల్సి ఉంటుందని అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. రికార్డులు మెం టేన్ చేయాలన్నారు. అలాగే పబ్లిక్ స్థలాల్లో,కల్లు దుకాణాల్లో,మద్యం,బార్ అండ్ రెస్టారెంట్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్య లు తీసుకోవాలని ఆయన అబ్కారీ శాఖ అధికారులను ఆదేశించారు. పోలీసుశాఖ ఎక్సైజ్ శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని, ఇదో సామాజిక బాధ్యత గా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మెడికల్ దుకాణాలలోనూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు.ముఖ్యంగా జిల్లా కేంద్రంలో ప్రతీ ఆటో వెనక యాంటీ డ్రగ్స్ పోస్టర్ల ను ఏర్పాటు చేసిన విస్తృత ప్రచారం చేయాలనిఆర్ టీ వో మేఘా గాంధీకి ఆయన సూచించారు.ఆటో యూనియన్ నాయకులతో మాట్లాడి పోస్టర్లు ఏర్పాటు చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో అబ్కారీ శాఖ సీ.ఐ.అనంతయ్య డీ.ఐ.ఈ.వో సుదర్శన్ వైద్యశాఖ నుంచి అశోక్ కుమార్, విద్యాశాఖ నుంచి రాజేందర్,కలెక్టరేట్ సీసెక్షన్ అధికారిని రాణీ దేవి,డ్రగ్ ఇన్స్ పెక్టర్,ఎక్సైజ్ ఎస్.ఐ, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కు కొండగట్టుతో అనుబంధం..

గుండా సంతోష్ నేత

**కామారెడ్డి,డిసెంబర్30(సూర్యరేఖ)** జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కొండగట్టుతో అనుబంధం ఉన్నదని జనసేన పార్టీ నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి గుండా సంతోష్ నేత అన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ ద్వారా రూ.35 కోట్లు ఆలయ నిర్మాణానికి టిటిడి అందిస్తుందని ఇట్టి డబ్బులు 96 గదులతో భక్తులకు బస కోసం సత్రం నిర్మించడంతోపాటు ఆలయ అభివృద్ధి పనులకు ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు.జనసేన అధినేత తన ఎన్నికల ప్రచార వాహనం వారాహి వాహనానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆయన తెలిపారు అనంతరం ఎన్నికల్లో విజయం సాధించాక మరోసారి కొండగట్టు అంజన్న సన్నిధికి వచ్చి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారని అంజన్న దర్శనానికి వచ్చిన సమయంలో ఆలయం అభివృద్ధి కోసం ఏమైనా చేయాలని ఉందని తనకు తోచిన సాయం అందించేలా చేస్తానని మాట ఇచ్చారని మాట ప్రకారం ఇప్పుడు టిటిడి ద్వారా నిధులు విడుదల చేశారని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడుతో చర్చించి కొండగట్టు అంజన్న ఆలయం అభివృద్ధికి



పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేయించారని గుండా సంతోష్ నేత తెలిపారు.జనవరి 3న కొండగట్టు అంజన్న సన్నిధికి వస్తున్న పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులకు పవన్ కళ్యాణ్ అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు.పవన్ కళ్యాణ్ అభిమానులు శ్రీనివాస్,గణేష్,తేజ గంగారెడ్డి,మనోజ్,ఆవుల వెంకటేశ్వర్లు,శివ,షాదుల్లా, నజీర్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి..

కార్పొరేటర్ అర్చన జయప్రకాష్



**రాజేంద్రనగర్,డిసెంబర్30(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ జోన్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అనురాగ్ జయంతిని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ తో కార్పొరేటర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాజేంద్ర నగర్ డివిజన్ లోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని కోరారు. అలాగే రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని బండ్లగూడకు తరలించొద్దని సూచించారు.సర్కిల్ కార్యాలయాన్ని బండ్లగూడ పూతలిస్తే రాజేంద్రనగర్ ఉనికి కోల్పోతుందన్నారు. ప్రజలందరికీ సౌకర్యవంతంగా ఉండే ప్రస్తుత కార్యాలయాన్ని సర్కిల్ కార్యాలయం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ డివిజన్ లోని సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సేవాలాల్ మందిరంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నిరుడు శేఖర్ ముదిరాజ్



**రాజేంద్రనగర్,డిసెంబర్30(సూర్యరేఖ)** సేవాలాల్ మందిరంలో ప్రత్యేక పూజలలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని మాజీ కిస్మత్పూర్ సర్పంచ్,రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు.మంగళవారం కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని ఎర్రకుంట తండాలో గల జై సేవాలాల్ మందిరంలో మంగళవారం నిర్వహించిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో అనంతరం ఆయన భోగ్ బండార్ ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎర్రకుంట లంబాడీ తండాలో సేవాలాల్ మందిరాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. అందరూ కలిసికట్టుగా ఉంటూ దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరచుకోవాలన్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ లు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు మన్నే నవీన్ ముదిరాజ్,దేవాలయ కమిటీ సభ్యులతో పాటు స్థానికులు సపవత్ గోవింద్,శంకర్,బుగ్య నాయక్,బాలాజీ నాయక్,హిర లాల్,దేశ్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి..

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని




**మంచిర్యాల,డిసెంబర్30,(సూర్యరేఖ)** రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల మాట్లాడుతూ... మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టిఈ పోల్ పోర్టల్ లో అందుబాటులో ఉంచడం జరిగిందని,అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని మున్సిపల్ కమిషనర్లు తమ వివరాలతో లాగిన్ తీసుకొని వారికి సంబంధించిన మున్సిపల్ ఓటర్లను వార్డుల వారి మ్యాపింగ్ చేయాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేపట్టాలని,ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత నోడల్ అధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి. చంద్రయ్య మాట్లాడుతూ. జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపాలిటీలలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలయత్ అలీ,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బాక్సాఫీస్ వద్ద 'మెగా-విక్టరీ' హంగామా..
## 'మన శంకరవరప్రసాద్ గారు' నుంచి మాస్ సాంగ్ రిలీజ్!

రాబోయే సంక్రాంతికి థియేటర్లలో అసలైన పూనకాలు తెచ్చేందుకు సిద్ధమవుతున్నారు అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి. ఆయన ప్రధాన పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. ఈ చిత్రంలో వెంకటేష్ ఒక పవర్‌ఫుల్ అతిథి పాత్రలో నటిస్తుండటం విశేషం. ఈ సినిమా విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్ర యూనిట్ 'ఆర్ యూ రెడీ' అనే మాస్ పాటను విడుదల చేసింది. ప్రముఖ గీత రచయిత కాసర్ల శ్యామ్ అందించిన సాహిత్యం మాస్ ఆడియన్స్‌ను ఉర్రూతలూగిస్తోంది. "ఏంటి బాసూ సంగతీ.. అదిరిపోద్దీ సంక్రాంతీ.., ఏంటి వెంకీ సంగతీ.. ఇరగతీద్దాం సంక్రాంతీ.." అంటూ సాగే లైన్లు అభిమానుల చేత ఈలలు వేయిస్తున్నాయి. మెగాస్టార్ తన సిగ్నేచర్ స్టెప్పులతో గ్రేస్‌ను చూపిస్తుంటే, వెంకటేష్ తనదైన కామెడీ టైమింగ్ మరియు మేనరిజమ్స్‌తో పాటలో జోష్ నింపారు. పాట చిత్రీకరణలో అనిల్ రావిపూడి తనదైన కలర్‌ఫుల్ అండ్ ఎనర్జిటిక్ మార్క్‌ను చూపించారు. ఈ చిత్రంతో మెగాస్టార్ మరోసారి తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపించుకోవడానికి సిద్ధమయ్యారు. వెంకటేష్ తోడవ్వడంతో ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులకు కూడా ఫుల్ మీల్స్ లాంటి విందు అని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## మిక్స్‌డ్ టాక్ నుంచి స్టడీ కలెక్షన్స్ బాక్సాఫీస్ వద్ద నిలదొక్కుకుంటున్న 'ఛాంపియన్'




ఐదు రోజుల క్రితం థియేటర్లలో విడుదలైన 'ఛాంపియన్' సినిమాకు మొదటిరోజు నుంచి ఆహా, ఓహో అనే స్థాయి టాక్ రాలేదు. అయితే "ఓ సారి హ్యాపీగా చూసేయొచ్చు" అనే డీసెంట్ స్పందనతోనే సినిమా ప్రయాణం మొదలైంది. టాక్ ఎలా ఉన్నా, బాక్సాఫీస్ వద్ద మాత్రం ఈ సినిమా తన సత్తా చాటుతోంది. విడుదలైన కొద్ది రోజులలోనే స్టడీ కలెక్షన్లతో వీర విహారం చేస్తూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. నిజానికి ఈ సినిమాపై ముందు నుంచే ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీ క్రియేట్ అయింది. అందుకు ప్రధాన కారణం స్వప్న సినిమాస్ బ్యానర్. 'మహానటి', 'జాతిరత్నాలు', 'సీతారామం' వంటి కల్ట్ చిత్రాలు అందించిన ఈ ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తున్న సినిమా కావడంతోనే మొదటి నుంచే సాలిడ్ అంచనాలు ఏర్పడ్డాయి. దీనికి తోడు టీజర్, ట్రైలర్‌లు కూడా సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. రిలీజ్ రోజున మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, ఆ తర్వాత పరిస్థితి క్రమంగా మారింది. సినిమా చూసిన ప్రేక్షకుల నుంచి పాజిటివ్ అభిప్రాయాలు వెల్లువెత్తడంతో వర్డ్ ఆఫ్ మౌత్ బలపడింది. అదే ప్రభావం నేరుగా బాక్సాఫీస్ కలెక్షన్లపై పడింది. రోజు గడిచే కొద్దీ థియేటర్లలో ఆక్యుపెన్సీ మెరుగుపడుతూ, సినిమాపై ఆసక్తి పెరుగుతూనే ఉంది. నాలుగు రోజుల పాటు డీసెంట్ వసూళ్లు నమోదు చేస్తూ 'ఛాంపియన్' మంచి బజ్‌ను కొనసాగిస్తోంది. మొదటి రోజు తర్వాత నెమ్మదిగా పుంజుకున్న ఈ సినిమా, రెండో రోజు నుంచి స్టడీ కలెక్షన్లు రాబట్టడం విశేషం. ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు యూత్ వర్గాలు థియేటర్లకు రావడం కలెక్షన్లకు బలంగా మారింది. కథలోని ఎమోషన్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. మేకర్స్ వెల్లడించిన వివరాల ప్రకారం, 'ఛాంపియన్' సినిమా ఐదు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.12.51 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. షేర్ పరంగా చూస్తే రూ.7 కోట్ల వరకు రాబట్టింది. ఈ సినిమా క్లీన్ హిట్ కావాలంటే ఇంకా సుమారు రూ.4 కోట్ల షేర్ కలెక్ట్ చేయాల్సి ఉంది. టాక్ మరింత పాజిటివ్‌గా కొనసాగితే, వీక్‌డేస్‌లో కూడా స్టడీ కలెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఇదే ఊపు కొనసాగితే, 'ఛాంపియన్' సేఫ్ జోన్‌లోకి వెళ్లడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.




## బిగ్గెస్ట్ డిజాస్టర్ చిత్రంగా 'వృషభ'..
## నష్టం ఎన్నికోట్లు అంటే..

మలయాళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్‌కు ఈ ఏడాది బాగా కలిసొచ్చిందనుకుంటే.. తాజాగా విడుదలైన 'వృషభ' మూవీ తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచింది. 2025 మోహన్‌లాల్ నటించిన లూసిఫర్ (ఎంపురాన్) రూ. 268 కోట్లు, తుదరమ్ రూ. 235 కోట్లు, హృదయపూర్వం రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరాయి. కానీ, ఈ ఏడాది చివరలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'వృషభ' భారీ నష్టాలను మిగిల్చింది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదలైన 'వృషభ' మూవీ బాక్సాఫీస్ వద్ద 5రోజుల్లో రూ. 1.94 కోట్లు మాత్రమే వసూలు చేసింది. సుమారు రూ. 70 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ దారుణమైన ఫలితాన్ని అందుకుంది. ఈ ఏడాది బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా ఈ సినిమా ఉంది. ప్రాంతాల వారిగా 5రోజుల కలెక్షన్స్ ఇలా ఉన్నాయి. ఓవర్సీస్‌లో ఈ చిత్రం దాదాపు రూ. 25 లక్షలు, మలయాళంలో రూ. 1.01 కోట్లు, హిందీలో రూ. 8 లక్షలు, తెలుగు వెర్షన్ రూ. 32 లక్షలు, కన్నడ వెర్షన్ దాదాపు రూ. 4 లక్షలు మాత్రమే సాధించింది. ఫైనల్‌గా ఈ మూవీ రూ. 65 కోట్లకు పైగానే నష్టాన్ని మిగల్చడం ఖాయంగానే కనిపిస్తుంది. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో దర్శకుడు నందకిషోర్ 'వృషభ' చిత్రాన్ని తెరకెక్కించారు. తండ్రీ కొడుకుల చుట్టూ తిరిగే జన్మజన్మల కథగా ఈ మూవీ ఉంది. కొత్తదనం లేని కథతో ప్రేక్షకులకు విసుగు తెప్పించారని విమర్శలు ఉన్నాయి. ఇందులో కేవలం మోహన్‌లాల్ నటన మాత్రమే బాగుందని ప్రశంసలు వచ్చాయి. అజయ్, అలీ, అయ్యప్ప పి.శర్మ వంటి తెలుగునటులు ఈ మూవీలో కీలక పాత్రల్లో కనిపిస్తారు.

## స్టార్ దర్శకుడితో 'కమల్ హాసన్' సినిమా.. జరిగేపనేనా..?

సినిమా రంగంలో ఏదైనా జరగవచ్చు. ఎవరు ఎవరినైనా దర్శకత్వం వహించవచ్చు. అయితే కథే ఇక్కడ ప్రధానాంశం. అది సరిగా సెట్ కాకపోవడంతోనే రజనీకాంత్ హీరోగా సుందర్.సి దర్శకత్వం వహించాల్సిన చిత్రం తెర రూపం దాల్చలేదు. తాజాగా ఒక రేర్ కాంబో గురించి వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అదేంటంటే కమలహాసన్ హీరోగా వెట్రిమారన్ దర్శకత్వంలో చిత్రం రూపొందే విషయమై చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం ఉంది. కమలహాసన్ ఏ తరహా చిత్రాన్నైనా చేయగలరు. అయితే వెట్రిమారన్‌కు ఒక ముద్ర ఉంది. ఆయన చిత్రాల కథలు వెనుకబడ్డ వర్గాల ఇతి వృత్తం, నేరారోపణలకు బలైన యువత ఇతి వృత్తంతో ఉంటాయి. తాజాగా ఈయన శింబు హీరోగా అరసన్ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఉత్తర చెన్నైకి చెందిన గ్యాంగ్‌స్టర్స్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని కలైపులి ఎస్.థాను తన వి.క్రియేషన్ పతాకంపై నిర్మిస్తున్నారు. అదే విధంగా నటుడు కమలహాసన్ తాజాగా స్టంట్‌మాస్టర్ల ద్వయం అన్బరివ్‌ల దర్శతకత్వంలో నటిస్తూ, తన రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషన్ పతాకంపై నిర్మించే పనిలో బిజీగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వెట్రిమారన్ దర్శకత్వంలో కమలహాసన్ హీరోగా నటించే చిత్రం గురించి చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఇందులో నిజమెంతోగానీ, ఇదే గనుక జరిగితే కచ్చితంగా వైవిధ్యభరిత కథా చిత్రం అవుతుంది.



## డ్రాగన్ కంట కన్నీరు..
## సల్మాన్ ఖాన్ గల్వాన్ మూవీపై చైనా మీడియా అక్కసు!

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నటిస్తున్న తాజా చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' టీజర్ విడుదలైనప్పటి నుంచీ సరిహద్దు అవతల చైనాలో ప్రకంపనలు మొదలయ్యాయి. డిసెంబర్ 27న సల్మాన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఈ టీజర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తుండటంతో, చైనా అధికారిక పత్రిక 'గ్లోబల్ టైమ్స్' ఈ సినిమాపై అక్కసు వెళ్లగక్కింది. భారత సైనికుల వీరత్వాన్ని చాటిచెప్పే ఈ చిత్రాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో చైనా మీడియా తన సంపాదకీయంలో పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. బ్యాటిల్ ఆఫ్ గాల్వాన్ వాస్తవ సంఘటనల ఆధారంగా తీసిన సినిమా కాదని, కేవలం భారతీయుల్లో జాతీయవాదాన్ని రెచ్చగొట్టడానికి రూపొందించిన నేషనలిస్టిక్ మెలోడ్రామా అని చైనా కొట్టిపారేసింది. అంతేగాకుండా 2020 గల్వాన్ ఘర్షణల్లో భారత సైనికులే చొరబాటుకు పాల్పడ్డారని బుకాయిస్తూ.. సినిమాలో తమ సైన్యాన్ని విలన్లుగా చూపించడం సరికాదని చైనా వాదిస్తోంది. అలాగే అంతర్జాతీయ వేదికలపై చైనా సైనికుల మరణాల సంఖ్య గురించి భారత్ అబద్ధాలు ప్రచారం చేస్తోందని గ్లోబల్ టైమ్స్ ఆరోపించింది.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,